PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 20-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 139 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# 'మహా జంగిల్ రాజ్'

## కు ముగింపు పలుకుతాం: ప్రధాని మోదీ



- మహా జంగిల్ రాజ్‌కు ముగింపు: గతంలో బిహార్‌లో 'జంగిల్ రాజ్ణను ఎలాగైతే ఎదుర్కొన్నారో, అదే విధంగా 2026 ఎన్నికల్లో బెంగాల్‌లోని లిలి'మహా జంగిల్ రాజ్ణలిలికు ప్రజలు ముగింపు పలుకుతారని మోదీ ధీమా వ్యక్తం చేశారు.
- అవినీతి మరియు బంధుప్రీతి: మమతా బెనర్జీ పాలనలో రాష్ట్రం అవినీతి, బంధుప్రీతి మరియు బుజ్జగింపు రాజకీయాలకు నిలయంగా మారిందని విమర్శించారు.
- కేంద్ర పథకాల నిలిపివేత: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షమ పథకాలను బెంగాల్ ప్రజలకు అందకుండా రాష్ట ప్రభుత్వం అడ్డుకుంటోందని ప్రధాని ఆరోపించారు.
- జాతీయ భద్రత - చొరబాట్లు: టీఎంసీ తన రాజకీయ లబ్ధి కోసం చొరబాటుదారులకు మద్దతిస్తూ దేశ భద్రతను ప్రమాదంలో నెట్టేస్తోందని మండిపడ్డారు. భాజపా అధికారంలోకి వస్తే సరిహద్దుల వద్ద చొరబాట్లను అడ్డుకుంటామని, అక్రమ వలసదారులను తరిమికొడతామని హామీ ఇచ్చారు.

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ని ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర విమర్శలు చేశారు. మమత పాలనలో బెంగాల్‌లో అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయన్నారు. తమ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను బెంగాల్ ప్రజలకు అందకుండా మమత ప్రభుత్వం అడ్డుకుంటోందని ప్రధాని ఆరోపించారు. వీరితో విసిగిపోయిన ప్రజలు భాజపా వైపు చూస్తున్నారన్నారు. బిహార్‌లో జంగిల్ రాజ్‌కు తగిన బుద్ధి చెప్పినట్లే.. 2026 ఎన్నికల్లో 'మహా జంగిల్ రాజ్'కు ముగింపు పలుకుతామన్నారు. సింగూర్‌లో నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పేజి 2లో

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు..

### అత్యవసర ల్యాండింగ్



- ప్రమాద గంట: ఢిల్లీ నుంచి పశ్చిమ బెంగాల్‌లోని బాగ్‌డోగరాకు 238 మంది ప్రయాణికులతో బయల్దేరిన ఇండిగో విమానంలో ఈ ఘటన జరిగింది.
- బెదిరింపు నోట్: విమానం గాల్లో ఉన్న సమయంలో, టాయిలెట్‌లోని ఒక టిష్యూ పేపర్‌పై బాంబు ఉన్నట్లు రాసి ఉన్న నోట్‌ను సిబ్బంది గుర్తించారు.
- తక్షణ స్పందన: పైలట్లు వెంటనే లఖ్‌నవూ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ)ని సంప్రదించి అత్యవసర ల్యాండింగ్‌కు అనుమతి కోరారు.

2లో

## ధర్మంతోనే భారత్ విశ్వగురువుగా ఎదుగుతుంది: మోహన్ భాగవత్



ధర్మంతోనే భారత్ విశ్వగురువు గా ఎదుగుతుందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) అధినేత మోహన్ భాగవత్ పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక పరిజ్ఞానం ప్రపంచానికి అవసరమని చెప్పారు. ముంబయిలో నిర్వహించిన 'విహార్ సేవక్ ఉర్జా మిలన్' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు."ధర్మం అనే సూత్రంపై ప్రతి విషయం ఆధారపడి ఉంది. ఇదే ప్రపంచాన్ని నడిపిస్తోంది.

పేజి 2లో

## మేడారంలో కొనసాగుతోన్న తెలంగాణ మంత్రివర్గ సమావేశం



మేడారం: సమ్మక-సారలమ్మ మహా జాతర నేపథ్యంలో ములుగు జిల్లా మేడారంలోని హరిత హెూటల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది. 22 అంశాలపై భేటీలో చర్చిస్తున్నారు. హైదరాబాద్ వెలుపల క్యాబినెట్ సమావేశం కావడం ఇదే తొలిసారి. కేబినెట్ బేటీకి ముందు.. మేడారంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పరిశీలించారు. సీసీ కెమెరాల అనుసంధానం, డ్రోన్ కెమెరాలు, ఏఐ టెక్నాలజీ పనితీరును పర్యవేక్షంచారు. మేడారం మహా జాతర భద్రతా ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# బ్రిటీషర్ల కంటే ఎక్కువ ప్రమాదం భాజపాతోనే..: సీఎం రేవంత్‌రెడ్డి

- చారిత్రక పోరాటం: దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పోరాడారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.
- భూసంస్కరణలు: "దున్నేవాడిదే భూమి" అని కమ్యూనిస్టులు నినాదం ఇస్తే, దానికి చట్టరూపం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.
- సాయుధ పోరాటం: నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రాణాలర్పించిన 4 వేల మంది వీరులను ఆయన స్మరించుకున్నారు.

మిగతాది 2లో




## రోహిత్ 'పట్టు' తప్పుతోంది.. మూడు వన్డేల్లోనూ ఒకేలా..



2లో

## సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఎన్టీఆర్ బతికే ఉంటారు: నందమూరి బాలకృష్ణ



2లో

## ఈనెల 25న తిరుమలలో రథసప్తమి..

### తితిదే విస్తృత ఏర్పాట్లు



2లో

## కట్టు కథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు: భట్టి విక్రమార్క

- ప్రజా సేవకే ప్రాధాన్యత: తాను రాజకీయాల్లోకి వచ్చింది ఆస్తుల సంపాదన కోసం కాదని, రాష్ట్ర ఆస్తులను కాపాడి పేదలకు పంచడమే తన లక్ష్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.
- నైనీ బొగ్గు బ్లాక్ వివాదం: నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఒక పత్రికలో వచ్చిన కథనాలు పూర్తిగా "కట్టుకథలు" అని కొట్టిపారేశారు. ప్రజలను మభ్యపెట్టడానికే ఇలాంటి అడ్డగోలు రాతలు రాస్తున్నారని మండిపడ్డారు.




2లో

## భారత్ అభివృద్ధి కోసం మోదీ చేసిందేమీ లేదు: డి.రాజా



ఖమ్మం: సీపీఐ ప్రస్థానం ఎన్నో త్యాగాలతో మొదలైందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలు ఖమ్మంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, సీపీఐ అగ్రనేతలు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన సీపీఐ శ్రేణులతో ఖమ్మం నగరం ఎరుపెక్కింది.

పేజి 2లో

# సంపాదకీయం

## బొగ్గు కోసం... నీచ కథనం!

అసలేం జరిగింది? ఎన్టీవీ జర్నలిస్టులను పోలీసులు అరెస్టు చేయడానికి కారణమేమిటి? గతంలో ఎన్నడూ లేనంతగా అఖిల భారత సర్వీసు అధికారులు సదరు చానల్‌పై చర్యలు తీసుకోవాలనేంత పట్టుదల ఎందుకు ప్రదర్శిస్తున్నారు? మంత్రి కోమటిరెడ్డిని, మహిళా ఐఏఎస్ అధికారులను ఈ వివాదంలోకి ఎన్టీవీ లాగడం వెనుక ఏం జరిగింది? ఈ వ్యవహారంలో మీడియా హద్దులు దాటిందా? ఈ మొత్తం వ్యవహారానికి సింగరేణి సంస్థకు చెందిన నైనీ బొగ్గు బావి నుంచి బొగ్గు తవ్వకానికి సంబంధించిన టెండర్ కారణమా? భారత రాష్ట్ర సమితి నాయకులు విమర్శిస్తున్నట్టుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మీడియాను అణచివేయడానికి ప్రయత్నిస్తున్నదా? లేక మీడియానే ప్రభుత్వాన్ని లొంగదీసుకొనే ప్రయత్నం చేసిందా? ఈ వ్యవహారంపై బయట జరుగుతున్న ప్రచారమేమిటి? తెర వెనుక జరిగిందేమిటి? వ్యాపార ప్రయోజనాలకోసం మహిళా అధికారుల వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సమర్థనీయమా? ఈ ప్రశ్నలకు సమాధానాలు లభించాలంటే అసలేం జరిగిందో తెలుసుకోవాలి! ఎక్కడో ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ కోసం టెండర్లు పిలవడమేమిటి? ఆ టెండర్ల ఖరారులో జాప్యం జరగడమేమిటి? ప్రతిగా ఎన్టీవీలో ఒక అనైతిక కథనం ప్రసారం అవడమేమిటి? ఇందులో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాత్ర ఏమిటి? ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రంగంలోకి ఎలా వచ్చారు? ఈ వ్యవహారం గురించి తెలిసి కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు మౌనంగా ఉండిపోవలసి వచ్చింది? అని ప్రశ్నించుకుంటే మళ్లీ నైనీ బొగ్గు బ్లాక్ వ్యవహారమే మూల కారణమని స్పష్టమవుతుంది.

నైనీ బ్లాక్ నుంచి బొగ్గు తవ్వి తీసే కాంట్రాక్టు భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు కూడా వివాదాస్పదమైంది. అప్పట్లో అదానీని ముందుపెట్టి ప్రతిమా శ్రీనివాస్‌కు చెందిన సంస్థకు ఈ కాంట్రాక్టు కట్టబెట్టాలని కేసీఆర్ ప్రభుత్వం యోచించింది. దీంతో అప్పట్లో ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి పోరాటం చేశారు. తన సోదరుడికి చెందిన సుశీ హైటెక్ కంపెనీకి సదరు టెండర్‌లో పాల్గొనే అవకాశం ఇవ్వకపోవడంతో ఆయన ఎంపీగా రాష్ట్ర స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు ఫిర్యాదులు చేశారు. దీంతో అప్పట్లో ఆ టెండరు ఖరారు చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఇంతలో ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడం జరిగింది. ప్రతిమా శ్రీనివాస్‌ను దృష్టిలో పెట్టుకొని తయారు చేసిన టెండర్‌ను రద్దు చేయడం జరిగింది. ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో మళ్లీ నైనీ బ్లాక్ వ్యవహారం తెర మీదకు వచ్చింది. ఇప్పుడు ఈ టెండర్‌పై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎన్టీవీ అధిపతి నరేంద్ర చౌదరి ఆసక్తి చూపుతున్నారని... తాము తెరమీదకు తెచ్చిన సంస్థకు టెండర్ దక్కేలా టెండర్ నిబంధనలు రూపొందించారని అధికారులు చెబుతున్నారు. టెండర్‌లో పాల్గొనే సంస్థలు సదరు బొగ్గు బ్లాక్‌ను సందర్శించాలన్న వింత నిబంధనను విధించారు. బొగ్గు బ్లాక్‌ను ఎవరైనా సందర్శించవచ్చు కదా? అదేమి నిబంధన? క్షేత్ర స్థాయి పరిస్థితులు, ఓవర్ బర్డెన్ ఎంత అనేది నిర్ణయించుకోకుండా ఏ కంపెనీ అయినా రేట్ ఎలా కోట్ చేస్తుంది? అయినా, ఫీల్డ్ విజిట్ చేసి ఉండాలన్న నిబంధన విధించడం హాస్యాస్పదం కాదా? అస్మదీయులకు మాత్రమే టెండర్‌లో పాల్గొనే అవకాశం కల్పించడానికే ఇటువంటి సిల్లీ నిబంధన విధించారని చిన్న పిల్లల్ని అడిగినా చెబుతారు.

దీంతో మేఘా ఇంజనీరింగ్ కంపెనీని రంగంలోకి దించారు. మైనింగ్‌లో అనుభవం లేని మేఘా ఇంజనీరింగ్ కోసమే ఫీల్డ్ విజిట్ అనే నిబంధనను పెట్టారని అధికారులు చెబుతున్నారు. ఎన్టీవీ యజమాని చౌదరి అల్లుడికి చెందిన వెన్సర్ కంపెనీకి కూడా అర్హత లేనందున మేఘా, వెన్సర్‌లను కలిపి జాయింట్ వెంచర్‌గా ఏర్పాటుచేశారు. ఈ దశలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రంగప్రవేశం చేశారు. తన సోదరుడికి చెందిన సుశీ హైటెక్ కంపెనీకి ఫీల్డ్ విజిట్ సర్టిఫికెట్ జారీ చేయవలసిందేనని ఆయన పట్టుబట్టారు. సుశీ హైటెక్ కంపెనీకి సర్టిఫికెట్ జారీ అయితే పోటీ ఏర్పడుతుంది. తమ స్కెచ్ అమలు కాదని భావించి ఒక అనైతిక కథనం వండి వార్చారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోదరుడి కంపెనీని పోటీ నుంచి తప్పించడానికి చేసిన ఈ ప్రయత్నాలు ఫలించలేదు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇదే బొగ్గు బ్లాక్ కోసం ప్రధాన మంత్రిని సైతం కలిసి టెండర్లు రద్దు చేయించిన అనుభవం ఉన్న వెంకటరెడ్డి ఇప్పుడు కూడా సదరు బొగ్గు బ్లాక్ కోసం పట్టుబడుతున్నారు. దీంతో వివాదం రేవంత్‌రెడ్డి వద్దకు చేరింది. ఇదంతా కొంప ముంచే వ్యవహారంలా ఉందని భావించిన ముఖ్యమంత్రి సదరు టెండరును ఖరారు చేయకుండా వాయిదా వేయించారు. ఆ వెంటనే నల్లగొండ జిల్లాకు చెందిన ఒక మంత్రి రాసలీలలు అని ఎన్టీవీలో కథనం ప్రసారమైంది. దీంతో మంటలు అంటుకున్నాయి. రాజకీయం--వ్యాపారం-- జర్నలిజం అన్నీ కలగాపులగం అయ్యాయి.

వ్యవహారం ఇంత దూరం రావడానికి కూడా ఈ నిబంధనే కారణం. క్షేత్ర స్థాయి సందర్శన ఏ కంపెనీ అయినా చేయవచ్చు కదా? ఇంత సింపుల్ నిబంధన పెట్టారేమిటి? అనే సందేహం ఎవరికైనా కలుగుతుంది. అయితే ఇందులోనే తిరకాసు అంతా ఉంది. కావలసిన కంపెనీ వారికి మాత్రమే ఫీల్డ్ విజిట్ సర్టిఫికెట్‌ను అధికారులు జారీ చేస్తారు. తస్మదీయ కంపెనీలకు సర్టిఫికెట్ జారీ చేయరు. ఈ లొసుగును అడ్డుపెట్టుకొని కావాల్సిన కంపెనీకి నైనీ కోల్ బ్లాక్‌ను కేటాయించడానికి స్కెచ్ సిద్ధమైంది. అనుకున్నవన్నీ అనుకున్నట్టు జరగవు కదా! ఈ దశలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోదరుడైన అనిల్‌రెడ్డికి చెందిన సుశీ హైటెక్ కంపెనీ రంగంలోకి దిగింది. మైనింగ్ తవ్వకాల్లో ఈ కంపెనీకి అనుభవం ఉంది. పలు రాష్ట్రాలలో బొగ్గు తవ్వకాలు జరుపుతోంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఒక్క కంపెనీకే టెండర్‌లో పాల్గొనే అర్హతలు ఉన్నాయి. అయితే, ఫీల్డ్ విజిట్ సర్టిఫికెట్ జారీ చేయడంలో అధికారులు తాత్సారం చేయడంతో సింగరేణి సీఎండీ కృష్ణభాస్కర్‌కు ఆ కంపెనీ ఒక విజ్ఞాపన పత్రం అందజేసింది. దీంతో సుశీ హైటెక్ కంపెనీకి కూడా ఫీల్డ్ విజిట్ సర్టిఫికెట్ జారీ చేయవలసిందిగా సదరు పత్రంపై సింగరేణి సీఎండీ ఎండార్స్ చేశారు. సీఎండీ ఆదేశాలు అమలైతే టెండర్లలో పోటీ ఏర్పడుతుంది. తాము అనుకున్న కంపెనీకి టెండర్ దక్కకపోవచ్చు అన్న ఉద్దేశంతో ఎన్టీవీని రంగంలోకి దించారు. ఈ వ్యవహారంలో ఎన్టీవీ ఎందుకు తలదూర్చిందన్న సందేహం కలగడం సహజం. ఈ టెండర్ ద్వారా ఆర్థిక ప్రయోజనాలు పొందాలంటే పేరొందిన ఏదో ఒక కంపెనీ కావాలి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుటుంబ సభ్యులకు మైనింగ్‌లో అనుభవం లేదు. ఎన్టీవీ అధిపతి నరేంద్ర చౌదరి అల్లుడికి కూడా అనుభవం లేదు.

## సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఎన్టీఆర్ బతికే ఉంటారు: నందమూరి బాలకృష్ణ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారని ఆయన కుమారుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఘాట్ వద్ద కుటుంబసభ్యులతో కలిసి ఆయన నివాళులర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, నందమూరి రామకృష్ణ, నందమూరి సుహాసిని తదితరులు ఎన్టీఆర్‌కు నివాళులర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మీడియాతో బాలకృష్ణ మాట్లాడారు. ఎన్టీఆర్ సినీ, రాజకీయ ప్రస్థానాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

"మహానుభావులు కావాలంటే ఎంతో శ్రమ, దీక్ష అవసరం.. అవి ఎన్టీఆర్‌లో ఉండేవి. సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఆయన బతికే ఉంటారు. సినిమాల్లో ఎవరూ చేయని పాత్రలు ఎన్టీఆర్ చేశారు. ప్రతిపాత్రలోనూ పరకాయ ప్రవేశంతో నటనలో ఎన్నో ప్రయోగాలు చేశారు. తెదేపాను స్థాపించి సంచలనం సృష్టించారు. కొంతమందికే పరిమితమైన రాజకీయ రంగాన్ని అందరికీ చేర్చారు. బడుగు, బలహీనవర్గాలకు చేయూత అందించారు. నేను తెలుగువాడినని ప్రతి ఒక్కరూ గర్వించేలా చేశారు. పేదల ఆకలి బాధ తెలిసిన నాయకుడు ఆయన. అప్పట్లో ఎన్టీఆర్ తీసుకొచ్చిన పథకాలు.. ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయి. ప్రజల వద్దకు పాలనను చేరువ చేశారు. తెలుగు గంగ, గాలేరు నగరిలాంటి ప్రాజెక్టులు తీసుకొచ్చారు. ఆయన స్ఫూర్తిని తెదేపా కొనసాగిస్తోంది"అని బాలకృష్ణ అన్నారు. నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ తెలుగువారి గుండెచప్పుడు, కళామతల్లి ముద్దుబిడ్డ ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ, రాజకీయ రంగాల్లో ఆయన ఎన్నో సేవలు అందించారన్నారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారని చెప్పారు.

## ఈనెల 25న తిరుమలలో రథసప్తమి..

మొదటి పేజీ తరువాయి

తిరుమల: సూర్య జయంతి సందర్భంగా ఈనెల 25న తిరుమలబశ్రీశ్రీలలో రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నట్టు తితిదే ఓ ప్రకటనలో తెలిపింది. రథసప్తమి రోజు.. ఏడు వాహనాలపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. పవిత్రమైన మాఘ మాసంలో శుక్ల పక్ష సప్తమి తిథిని రథసప్తమి లేదా మాఘ సప్తమి అని పిలుస్తారు. ఆ పవిత్రమైన రోజున సూర్యదేవుడు జన్మించాడని, ప్రపంచం మొత్తానికి వెలుగు ప్రసాదించాడని వేదాల ద్వారా తెలుస్తోంది. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని భారీ సంఖ్యలో తిరుమలకు వచ్చే భక్తుల కోసం తితిదే విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను తితిదే రద్దు చేసింది. సుప్రభాతం, తోమాల, అర్చన ఏకాంతంగా నిర్వహిస్తారు.

**వాహన సేవల వివరాలు**

ఉదయం 5.30 నుంచి 8 గంటల వరకు(సూర్యోదయం ఉదయం 6.45 గంటలకు) -- సూర్యప్రభ వాహనం

ఉదయం 9 నుంచి 10 గంటల వరకు -- చిన్నశేష వాహనం

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు -- గరుడ వాహనం

మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు -- హనుమంత వాహనం

మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు -- చక్రస్నానం

సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు -- కల్పవృక్ష వాహనం

సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు -- సర్వభూపాల వాహనం

రాత్రి 8 నుంచి 9 గంటల వరకు -- చంద్రప్రభ వాహనం

## రోహిత్ 'పట్టు' తప్పుతోంది.. మూడు వన్డేల్లోనూ ఒకేలా..

మొదటి పేజీ తరువాయి

టీమ్ ఇండియాలో రోహిత్ శర్మ కు హిట్‌మ్యాన్ అనే పేరు ఉంది. తను అనుకుంటే ఎలాంటి బంతినైనా బౌండరీకి తరలించేంత సత్తా ఉంది. అదంతా తన బలంతోపాటు టైమింగ్‌తో చేస్తూ వచ్చాడు. అందుకే బౌలర్ ఎంత మంచి బంతి వేసినా బౌండరీకి దారిచూపించాడు. కానీ న్యూజిలాండ్ సిరీస్‌లో ఒకే తప్పు మళ్లీ మళ్లీ మూడు సార్లు చేశాడు. దీంతో రోహిత్ 'పట్టు' ఎందుకు తప్పుతోంది అనే చర్చ మొదలైంది.

న్యూజిలాండ్‌తో సిరీస్‌కి ముందు రోహిత్ శర్మ మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచుల్లో వరుసగా 75, 14, 57 పరుగులు చేశాడు. అంతకుముందు ఆస్ట్రేలియాపై సెంచరీ (121లి), అర్ధ సెంచరీ (73) ఉన్నాయి. అందుకే కివీస్ సిరీస్‌లో హిట్ మ్యాన్ షో చూద్దామని ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయారు. కానీ సిరీస్ ముగిసే సమయానికి 'ఏమైంది రోహిత్‌కి.. ఎందుకిలా ఔటవుతున్నాడు?' అని ఆశ్చర్యపోయే పరిస్థితి నెలకొంది.

కివీస్ సిరీస్ లో రోహిత్ స్కోర్లు చూస్తే మూడు మ్యాచుల్లో వరుసగా 26, 24, 11. ఈ మ్యాచుల్లో రోహిత్ షాట్ సెలక్షన్ బాగానే ఉన్నా.. బ్యాటు పట్టు తప్పుతోంది. మూడు మ్యాచుల్లో బంతి వేసే బౌలర్లు, పట్టే ఫీల్డర్ మారొచ్చు కానీ, ఒకేలా ఔటయ్యాడు. ప్రతిసారి షాట్ కొట్టేటప్పుడు చేతిలో బ్యాటు తిరిగిపోయింది. దాంతో పట్టు తప్పి.. టైమింగ్ కుదరక క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. దీంతో జట్టులో స్థానంపై మరోసారి చెణుకులు మొదలయ్యాయి.

అయితే, ఇలాంటి ఇబ్బందికర పరిస్థితుల్ని అర్థం చేసుకొని తనను తాను మర్చుకోవడంలో హిట్‌మ్యాన్ ఎప్పుడూ ముందుంటాడు. తన 'పట్టు'ను తిరిగి సాధించి తనేంటో నిరూపిస్తాడు. కాకపోతే వన్డేల్లో రోహిత్‌ని తిరిగి చూడాలంటే మరో ఆరు నెలలకుపైనే ఆగాలి. జులై 14 నుంచి ఇంగ్లాండ్ సిరీస్ మొదలవుతుంది. అప్పుడు టీమ్‌లోకి తీసుకుంటే తిరిగి ఇండియన్ జెర్సీ వేసుకుంటాడు.

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు..

మొదటి పేజీ తరువాయి

లఖ్‌నవూ: దిల్లీ నుంచి బెంగాల్‌లోని బాగ్‌డోగరా బయల్దేరిన ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడం కలకలం సృష్టించింది. దీంతో వెంటనే విమానాన్ని లఖ్‌నవూలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం 238 మంది ప్రయాణికులతో ఎయిరిండియా విమానం దిల్లీ నుంచి బాగ్‌డోగరాకు బయల్దేరింది.

విమానం గాల్లో ఉన్న సమయంలో టాయిలెట్‌లోని ఓ టిష్యూ పేపర్‌పై విమానంలో బాంబు పెట్టినట్లు రాసి ఉన్న బెదిరింపు నోట్‌ని సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన పైలట్లు లఖ్‌నవూ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కి సమాచారం అందించి అత్యవసర ల్యాండింగ్ కోసం అభ్యర్థించారు. దీంతో లఖ్‌నవూ విమానాశ్రయ అధికారులు ఫైర్ టెండర్లు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. విమానం ల్యాండ్ అయిన వెంటనే ప్రయాణికులను సురక్షితంగా కిందకు దించేశారు. అనంతరం విమానంలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. విమానాన్ని టెర్మినల్ ప్రాంతంలో ఉంచినట్లుగా అధికారులు తెలిపారు. ప్రయాణికులు తమ గమ్యస్థానాలను చేరడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

## ధర్మంతోనే భారత్ విశ్వగురువుగా ఎదుగుతుంది: మోహన్ భాగవత్

మొదటి పేజీ తరువాయి

ధర్మంతోనే భారత్ విశ్వగురువు గా ఎదుగుతుందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) అధినేత మోహన్ భాగవత్ పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక పరిజ్ఞానం ప్రపంచానికి అవసరమని చెప్పారు. ముంబయిలో నిర్వహించిన 'విహార్ సేవక్ ఉర్జా మిలన్' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

"ధర్మం అనే సూత్రంపై ప్రతి విషయం ఆధారపడి ఉంది. ఇదే ప్రపంచాన్ని నడిపిస్తోంది. ఈ ఆధ్యాత్మిక వారసత్వాన్ని పూర్వీకుల నుంచి భారత్ పొందింది. మతాన్ని ఆచరించి సత్యానికి కట్టుబడి ఉండే సాధువుల సూచనలను దేశం పాటిస్తోంది. దేశం విశ్వగురువుగా ఎదగాలంటే ధర్మమే అసలైన మార్గం. ఇలాంటి ఆధ్యాత్మిక పరిజ్ఞానం ప్రపంచానికి అవసరం" అని మోహన్ భాగవత్ వ్యాఖ్యనించారు.

"ధర్మం అనే వాహనంలో ప్రయాణిస్తే ప్రమాదాలు ఎప్పటికీ జరగవు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు, మనందర్నీ అదే చోదక శక్తి నడిపిస్తోంది. దేశాలు లౌకికంగా ఉండవచ్చు కానీ.. ఏ జీవి కూడా ధర్మానికి అతీతంగా మనుగడ సాగించలేదు" అని మోహన్ భాగవత్ వ్యాఖ్యానించారు.

## 'మహా జంగిల్ రాజ్' కు ముగింపు పలుకుతాం: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాల కోసం చొరబాటుదారులకు మద్దతిస్తూ.. దేశ భద్రతను ప్రమాదంలోకి నెట్టేస్తోందన్నారు. బెంగాల్ సరిహద్దులను కాపాడుకోవాలంటే సొంత ప్రయోజనాల కోసం కాకుండా దేశాభివృద్ధి కోసం పని చేసే ప్రభుత్వం కావాలన్నారు. బెంగాల్‌లో తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమికొడతామని హామీ ఇచ్చారు.

డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే మహిళలకు భద్రత

బెంగాల్‌లోని బహిరంగ ప్రదేశాలు, విద్యాసంస్థల్లో మహిళలపై లైంగిక వేధింపుల ఘటనలు తరచుగా వెలుగులోకి వస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే రాష్ట్రంలో మహిళలకు, చిన్నారులకు భద్రత అవసరమని పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం మాత్రమే ప్రజలకు రక్షణ, న్యాయం అందిస్తుందని అన్నారు.

## కట్టు కథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు: భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ ఆస్తులు, ఆత్మను కాపాడటమే తన లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క (మీఖశ్రీశ్రీబ దీష్ఘ్ఞఅ ఎఅఎతీఖఝఖతీఝ) అన్నారు. ఆస్తుల సంపాదన కోసమో.. వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో రాజకీయాల్లోకి రాలేదని చెప్పారు. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలు రాశారన్నారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."రాష్ట్ర ఆస్తులు, వనరులను సంరక్షంచి పేదలకు సమానంగా పంచడమే నా లక్ష్యం. సింగరేణి సంస్థ.. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లను పిలిచింది. దీనిపై కట్టుకథ, పిట్టకథలు అల్లి ప్రజలను మభ్యపెట్టేలా కథనం రాశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని సింగరేణి సంస్థకు సూచించాం. నేను వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి సన్నిహితుడిని కాబట్టి.. ఆయనపై ఉన్న కోపం నామీద చూపిస్తున్నారు. ఆ పత్రికలో వచ్చిన కథనం వెనుక రాజకీయ ఉద్దేశం ఏమిటో తెలిశాక పూర్తి వివరాలు వెల్లడిస్తా. గద్దలు, దోపిడీదారులు, వ్యవస్థీకృత నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతాను.ఒకరి వ్యక్తిత్వాన్ని హననం చేసే కథనాలు రాసే అధికారం ఎవరికీ లేదు. నాయకుల మధ్య విభేదాలు సృష్టించేందుకు కట్టుకథలు రాశారు. దీనికి భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు. సింగరేణి ప్రజల ఆస్తి.. బొగ్గుగనులు ప్రజల ఆత్మగౌరవం. పదవుల కోసం కాదు.. ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చాను. టెండర్లను పిలిచింది సింగరేణి సంస్థే.. మంత్రి కాదు. క్లిష్ట ప్రాంతాల్లో గనులున్నందున ఫీల్డ్ విజిట్ నిబంధన తప్పనిసరి. ఇలాంటి నిబంధనలు కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ ఉన్నాయి. ఓ ఛానల్ కథనంలో నా పేరును అనవసరంగా తీసుకువచ్చారు. మీడియా సంస్థల మధ్య ఉన్న విషయాల్లోకి ప్రజాప్రతినిధులను లాగొద్దు. వ్యక్తిగత వ్యవహారాల జోలికి వెళ్లడం తగదు" అని భట్టి విక్రమార్క అన్నారు.

## భారత్ అభివృద్ధి కోసం మోదీ చేసిందేమీ లేదు: డి.రాజా

మొదటి పేజీ తరువాయి

డి.రాజా మాట్లాడుతూ.. "1925 డిసెంబరు 26న కాన్పూర్‌లో సీపీఐ ఆవిర్భవించింది. ఇండియాకు సంపూర్ణ స్వరాజ్యం కావాలని ఆరంభంలోనే సీపీఐ చెప్పింది. 1885లోనే కాంగ్రెస్ పార్టీ ఏర్పడింది. ఆ పార్టీ ఏర్పడి 140 ఏళ్లు గడిచాయి. స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్, సీపీఐ కీలకపాత్ర పోషించాయి. స్వాతంత్ర్య సాధన కోసం సీపీఐ శ్రేణులు పోరాటం చేశాయి. ఆర్ఎస్ఎస్ పాత్ర ఏమీ లేదు. అప్పటి బ్రిటీష్ పాలకులతో ఆర్ఎస్ఎస్ చేతులు కలిపింది.పాలస్తీనాలో మారణహోమం జరుగుతోంది. వేల మంది అమాయకులను ఊచకోత కోస్తున్నారు. ఇజ్రాయెల్, అమెరికా కలిసి పాలస్తీనాలో దారుణాలు చేస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో హిట్లర్‌లా మారారు. నియంతలా మారి.. అన్ని దేశాలను బెదిరిస్తున్నారు. ప్రధాని మోదీ అమెరికా ముందు తలవంచారు. భారత్ అభివృద్ధి కోసం మోదీ చేసిందేమీ లేదు" అని డి.రాజా అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఆర్టీఐ చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీ సమాచార కమిషన్‌కు చీఫ్ కమిషనర్ సహా నలుగురు కమిషనర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు నియమితులయ్యారు. కమిషనర్లుగా వి.శరత్‌చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్న, ఒంటేరు రవిబాబు, పరవాడ సింహాచలం నాయుడును ప్రభుత్వం నియమించింది. మూడేళ్ల సర్వీస్ లేదా 65 ఏళ్లు వచ్చే వరకు ఆర్టీఐ కమిషనర్లుగా పదవిలో కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## బ్రిటీషర్ల కంటే ఎక్కువ ప్రమాదం భాజపాతోనే..: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఖమ్మం: కమ్యూనిస్టు మిత్రులను స్ఫూర్తిగా తీసుకొని గత అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడి.. పాశవికంగా వ్యవహరించిన ప్రభుత్వాలను పడగొట్టామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న పాశవిక శక్తులను ఓడించడానికి ప్రతిజ్ఞ చేయాల్సిన అవసరముందన్నారు. సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలు ఖమ్మంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, సీపీఐ అగ్రనేతలు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన సీపీఐ శ్రేణులతో ఖమ్మం నగరం ఎరుపెక్కింది.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "కాంగ్రెస్, కమ్యూనిస్టు సోదరులు కొట్లాడితేనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. దున్నివాడిదే భూమి అని కమ్యూనిస్టు పార్టీ నినాదం ఇస్తే.. దానికి చట్టరూపం కల్పించింది కాంగ్రెస్ సర్కారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది. రజాకార్లకు, నిజాంకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడారు. ఆనాడు జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో 4 వేల మంది వీరులు అమరులయ్యారు. మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఎర్రజెండా తలెత్తి నిలబడుతుంది. కమ్యూనిస్టుల కంచుకోట ఖమ్మంలో ఈ సభ జరగడం హర్షణీయం.

బ్రిటీషర్ల కంటే ఎక్కువ ప్రమాదం భాజపాతోనే. భాజపా అంటే బ్రిటీష్ జనతా పార్టీ. విభజించు, పాలించు, పేదవాళ్లను అణగదొక్కాలని బ్రిటీషర్ల నుంచి వచ్చిన ఆలోచనతోనే... ఇవాళ మనల్ని అణచివేయాలని చూస్తోంది. ఆనాడు కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీ కలిసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొస్తే.. ఇవాళ ఆ పథకాన్ని రద్దు చేశారు. నరేంద్ర మోదీ కార్పొరేట్ కంపెనీల చేతిలో కీలుబొమ్మగా మారి ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచి..

# రోడ్డు భద్రత ప్రతిజ్ఞ.

మేకార్తి దినపత్రిక జనవరి 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్ సేఫ్టీ ాతీతీఅజవ-ాశ్రీఅజవ. ప్రోగ్రాంలో బాగా సిద్దిపేట ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, సిద్దిపేట వన్ టౌన్ సిఐ వాసు దేవరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ మరియు వారి సిబ్బంది కలిసి సిద్దిపేట పట్టణంలోని ప్రధాన కూడలి అయిన ముస్తాబాద్ చౌరస్తా ఎక్కువగా యాక్సిడెంట్ ప్రమాదాలు జరుగుతున్న సిద్దిపేట టూ టౌన్ పరిధిలోని కుంకుమ్ మిల్లు చౌరస్తా ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్థలాలుగా గుర్తించి అక్కడ ఎలా ప్రమాదం జరిగే అవకాశం ఉంది అవునా వాహనదారులు ఆ యొక్క చౌరస్తానందు ప్రయాణించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కచ్చితంగా వాహనం నడపడానికి లైసెన్స్ కలిగి ఉండాలి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి, అలాగే కార్లు హెవీ వెహికల్స్ నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలి మద్యం సేవించి వాహనాలు నడపకూడదు వీలైనంతవరకు రాత్రి ప్రయాణాలు తగ్గించుకోవాలి లోబీం హై బీమ్ లైట్ల వల్ల కలిగే ప్రమాదాల గురించి



వివరించారు అలాగే మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకోబడుతుందో తెలిపి ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని వారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంతంలో ఇదివరకు యాక్సిడెంట్ గురై వారి సొంత వారిని కోల్పోయిన కుటుంబ సభ్యుల్ని పోలీసు వారు తీసుకొచ్చి వాహనదారులకి యాక్సిడెంట్ జరగడం ఎలా జరిగింది యాక్సిడెంట్ జరిగిన తర్వాత వారి కుటుంబ పరిస్థితి ఎలా ఉంది అని చెప్పించడం జరిగింది కావున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించండి మరియు క్షేమంగా తమ గమ్యస్థానాలను చేరుకోవాలని తెలియజేశారు . ాూ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ వాహనదారులు అందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది వాహనదారులు ప్రజలు మరియు ట్రాఫిక్,వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీరన్నపేటలో డెడ్ బాడీ ఫ్రిజర్ బాక్స్ విరాళం.

మేకార్తి దినపత్రిక జనవరి 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



వీరన్నపేట గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ ప్రజల అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉండే విధంగా డెడ్ బాడీ ఫ్రిజర్ బాక్స్?ను గ్రామపంచాయతీకి విరాళంగా అందజేశారు. గ్రామ సర్పంచ్ శైలజ శివశంకర్ సుమారు లక్ష రూపాయల స్వంత వ్యయంతో ఈ ఫ్రిజర్ బాక్స్‌ను అందించి, గ్రామంలో ఎవరికైనా అవసరం వచ్చినప్పుడు ఉచితంగా వినియోగించుకునేలా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఇది కేవలం మానవీయ సేవాభావంతో, గ్రామ ప్రజలకు అండగా నిలవాలనే మంచి ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమమని సర్పంచ్ తెలిపారు.

## క్యాలెండర్లు అందజేత

మేకార్తి దినపత్రిక జనవరి 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



తెలంగాణ భవన్ లో మాజీ రాజ్యసభ సభ్యులు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృషి కర్త జోగినపల్లి సంతోష్ కుమార్ స్వయంగా తాను కెమెరా లో భందించిన పక్షులు అన్ని కలిపిన 2026 క్యాలండర్లను గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఫౌండర్ రాఘవేందర్ యాదవ్ తెలంగాణ భవన్ లో మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్ర శేఖర్ కి, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి, ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ కి, మన్నే గోవర్ధన్ రెడ్డి కి మరియు తదితరులకు అందచేయడం జరిగింది.

## పైలాన్ ను ఆవిష్కరణ చేసిన ముఖ్యమంత్రి.

మేకార్తి దినపత్రిక జనవరి 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ఆదివాసీల అతిపెద్ద పండుగ అయిన మేడారం సమ్మక్క - సారలమ్మ పుణ్యక్షేత్రం పునరుద్ధరణ పూర్తయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రజలకు అంకితం చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా సమ్మక్క--సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని ఆశీర్వాదం పొందారు.దాదాపు వెయ్యేళ్ల వీరగాథకు, జాతి వారసత్వ సంపదకు సంబంధించిన చరిత్రకు అద్దం పట్టేలా రూపుదిద్దుకున్న మేడారం గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని పునఃప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు మంత్రివర్గ సహచరులు, ప్రజాప్రతినిధులతో కలిసి అమ్మవార్లను శదర్శించుకున్నారు. అంతకుముందు గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

## చేర్యాల నడి బొడ్డున ప్రమాదకర గుంత.

- ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని అధికారులు.
- ప్రమాద నివారణకు ఎర్ర జెండా సూచిక పెట్టిన నాయకులు.

మేకార్తి దినపత్రిక జనవరి 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




చేర్యాల నడి బొడ్డున నిత్యం వాహనదారులు, పాదచారులు తిరిగే కూరగాయల మార్కెట్ వద్ద జాతీయ రహదారిపై గుంత పడటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ గుంతలో కారు టైరు పడటం, ఇంతకు ముందు పాదచారులు పడిన సంఘటనలు ఉన్నా ఆర్ అండ్ బి అధికారులు, మున్సిపల్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే వారు లేక ఆ దారు వెంట వెళ్లాలంటే వాహనదారులు భయపడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. రాత్రి సమయంలో దగ్గరికి వెళ్లే వరకు గుంత కనిపించకపోవడంతో ఇప్పటికే చాలా ఘటనలు జరిగి గాయపడిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు కనులు తెరిచి గుంతను పూడ్చవలసిందిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, సీపీఐ జిల్లా నాయకులు ఈరి భూమయ్య లు సోమవారం గుంతపై ప్రమాద నివారణకు సీపీఐ ఎర్ర జెండా పెట్టి సూచికగా పెట్టారు. ఇతరులకు ఏమైనా గాయాలైన, ప్రమాదవశాత్తు ఇబ్బందులు పడిన దానికి పూర్తి బాధ్యత ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులు వహించవలసి ఉంటుందని ప్రజలు హెచ్చరించారు.

## కర్ణంపల్లి రేణుక ఎల్లమ్మ తల్లి నీ దర్శించుకున్న మల్కాజిగి మాజీ యం ఎల్ ఏ .మైనం పల్లీ హనుమంతరావు మరియు ఇంచార్జీ చెరుకు . శ్రీనివాస్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక జనవరి 19 పాపని స్వామి ప్రతినిధి.



చేగుంట మండలం కర్ణంపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ 26వ వార్షికోత్సవ మహోత్సవం ఆహ్వాన కార్యక్రమం లో పాల్గొనీ ఎల్లమ్మ తల్లి దర్శనం చేసుకున్న.మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు మరియు మన ప్రియతమ నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమంలో చేగుంట మండల ఎఎంసి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ తాడేం వెంగళరావు గారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు, గ్రామ నాయకులు, మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, నూతన సర్పంచులు వార్డు సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఇస్రో శాస్త్రవేత్త సాయి చరణ్ కు గ్రూప్ 3 ఉద్యోగం సాధించిన గుడి కాడి నాగరాజు కు ఘన సన్మానం

- బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక జనవరి 19 గంభీరావుపేట మండల రిపోర్టర్



బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ మరియు మండల బిజెపి నాయకులు ఇటీవల ఇస్రో శాస్త్రవేత్త ఉద్యోగం సాధించిన చొక్కయ్య గారి సాయి చరణ్ మరియు గ్రూప్ త్రీ ఉద్యోగం సాధించిన గుడికాడి నాగరాజు గార్లకు శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు వారికిమంచి ఆరోగ్యం ప్రసాదించాలని వారు మరిన్ని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆ శ్రీరామచంద్రుని కృప కటాక్షం ఉండాలని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ముస్తఫానగర్ సర్పంచ్ బండ సుకన్య దేవయ్య నాయకులు పత్తి స్వామిరాజ్ కిషన్ రావు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ దేవేందర్ యాదవ్ నర్సింలు శ్రీనివాస్ చారి రమేష్ భాస్కర్ నాయక్ ప్రశాంత్ రావు నవీన్ రాజు నాయకులు పాల్గొన్నారు

## గ్రామాల సర్వతోముఖాభివృద్ధి కై వీబీ-జీ రామ్ జీ పథకం

- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుంది
- ప్రతిపక్షాలు కావాలనే ఈ పథకాన్ని విమర్శిస్తున్నారు
- మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు

మేకార్తి దినపత్రిక, జనవరి 19 పుల్ల సాగర్ సిద్దిపేట రూరల్ రిపోర్టర్



గ్రామాల సర్వతోముఖాభివృద్ధి కై వీబీ-జీ రామ్ జీ పథకం ప్రారంభమైందని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. సోమవారం సిద్దిపేట బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీబీ-జీ రామ్ జీ కార్యశాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది కేవలం ఉపాధి హామీ పథకం మాత్రమే కాదు, వికసిత భారత్ లక్ష్యాన్ని నెరవేర్చే ఒక గొప్ప సంకల్పం అని స్పష్టం చేశారు. కావాలని ప్రతిపక్షాలు ఈ పథకాన్ని విమర్శిస్తూన్నాయే తప్ప వారు చేసిందేమీ లేదన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరి శంకర్, వంగ రామచంద్ర రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్ నిజాయితీ సెల్యూట్

ఓ ఆటో డ్రైవర్ మనిషి జీవితానికి అద్దం పట్టే ఈ ఘటన గంభీరావుపేటలో చోటుచేసుకుంది

మేకార్తి దినపత్రిక జనవరి 19 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన ఆటో డ్రైవర్ ఆశయం గారి (ఎగదండి) అశోక్ ఆదివారం రోజున మాఘ అమావాస్య జాతర సందర్భంగా ప్రయాణికులను గంభీరావుపేట నుండి భీమునిమల్లారెడ్డిపేటకు దింపెను మరునాడు సోమవారం తన ఆటోను శుభ్రం చేస్తుండగా ఆయనకు పరుసు కనిపించింది దాన్ని విప్పి చూడగా అందులో నగదు 5800రూపాయలు మరియు ఇంటి తాళంచెవి ఉన్నవి అయితే అశోక్ ఆ డబ్బులు తనవి కావని భావించి సోమవారం తనతో పాటు యూనియన్ సభ్యులను కూడా తీసుకువెళ్లి స్థానిక పోలీస్ స్టేషన్లో అందజేసి గొప్ప మనసును చాటుకున్నారు ఈ సందర్భంగా నిజాయితీ చాటుకున్న ఆటోడ్రైవర్ అశోక్ ని ఏఎస్ ఐ శ్రీనివాస్ అభినందించారు నిజాయితీకి ప్రతీకగా నిలిచిన అశోక్ లాగా ప్రతి ఒక్కరికి ఆదర్శమని ఎస్సై శ్రీనివాస్ ప్రశంసించారు నిజాయితీగా తన గొప్ప మనసుతో డబ్బులు తిరిగి ఇవ్వడంతో స్థానికులు అశోక్ ను అభినందించారు

## వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ.

మేకార్తి దినపత్రిక జనవరి 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటైన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా జనగామ పట్టణంలోని స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని, 354 స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ.1,03,67,691/- (ఒక కోటి మూడు లక్షల అరువై ఏడు వేల ఆరు వందల తొంభై ఒక్క రూపాయలు) విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళా సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి స్వయం సహాయక సంఘానికి గరిష్టంగా రూ.20 లక్షల వరకు రుణం మంజూరు అవుతుందని, అయితే ప్రస్తుతం అందులో రూ.5 లక్షల వరకు మాత్రమే వడ్డీ లేని రుణ సౌకర్యం వర్తిస్తోందని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధిని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో, ఈ వడ్డీ లేని రుణ పరిమితిని పూర్తి రూ.20 లక్షల వరకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

## కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయం దర్శించుకున్న, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యేహనుమంతరావు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ. శ్రీనివాస్ రెడ్డి.



మేకార్తి దినపత్రిక జనవరి 19 అక్బర్ పెట్ భూంపల్లి మండల్ రిపోర్టర్ బాస బాలకిషన్.

అక్బర్‌పేట.భూంపల్లి మండలం శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించరూ అక్బర్‌పేట--భూంపల్లి మండలంలోని ప్రసిద్ధ శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని మల్కాజ్?గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు గారు మరియు మన ప్రియతమ నాయకులు, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు దర్శించుకున్నారు..ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, శాంతి.సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి పని కల్పించాలని ఏపీఎమ్ కు వినతిపత్రం

మేకార్తి దినపత్రిక జనవరి 19 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలోని ఉపాధి హామీ కూలీలు ఈరోజు పని కల్పించాలని పని లేక వేరే గ్రామానికి పనిచేయడానికి వెళ్తున్నామని మాకు పని కల్పించాలని ఏపీఎంకు అరుణ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మండల వార్డ్ మెంబర్ల ఫోరం అధ్యక్షులు బండ రమేష్ మాజీ సభ్యులు కొక్కు వెంకటి శివంది మల్లయ్య శివరాత్రి రాజు శివంది రాములు బోదాసు రాజయ్య పాల్గొన్నారు

## నిజామాబాద్ జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు పోటీ చేయాలి

మే కార్తి దినపత్రిక నిజామాబాద్ ఇంచార్జ్ కె నగేష్



మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులు పోటీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ కోరారు సోమవారం రోజున ఆయన మాట్లాడుతూ జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులకు అవకాశం ఇచ్చిన పార్టీలకు బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని జనరల్ స్థానాల్లో పోటీ చేయడానికి ముందుకు వచ్చిన అభ్యర్థులను అన్ని రాజకీయ పార్టీలు తమ టికెట్లను బీసీలకు కేటాయించాలని కోరారు

# మాఘ అమావాస్య సందర్భంగాభక్తులతో కిట కిటలాడిన ఏడుపాయల

– ప్రత్యేక ఆలంకరణతో దుర్గమ్మ దర్శనం

మేకార్తి దినపత్రిక జనవరి 19



మాఘ అమావాస్య సందర్భంగా మెదక్ జిల్లాలోని ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. భక్తులు మంజీర నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, అమ్మవారిని దర్శించుకున్నారు. రద్దీ ఎక్కువగా ఉండటంతో దర్శనానికి గంటకు పైగా సమయం పట్టింది. ఆలయ ఈవో చంద్రశేఖర్ నేతృత్వంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వనదుర్గ నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# కాంగ్రెస్లో చేరడం వల్ల వెంట్రుక మందం కూడా లాభం: లేదు.పటాన్ చెరు MLA

మేకార్తి దినపత్రిక జనవరి 19

పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెస్ కండువా కప్పుకొని తప్పటడుగు వేశానని.. కన్నతల్లి లాంటిను మరవనని పటాన్చెరు మీూా గూడెం మహిపాల్రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన పటాన్చెరులోని ఓ కన్వెన్షన్లో నియోజకవర్గ స్థాయి నాయకులతో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్లో చేరడం వల్ల తనకు, నియోజకవర్గ ప్రజలకు వెంట్రుక మందం కూడా లాభం జరగలేదని వ్యాఖ్యానించారు.

# నందిగామ మండలం దాములూరు కూడలి గ్రామం సంగమేశ్వర స్వామి దేవస్థానం లో వేలం పాటలు

మేకార్తి దినపత్రిక జనవరి 19



ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం దాములూరు గ్రామంలో సంగమేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి పండుగ సందర్భంగా జరగబోయే తిరుణాల ఉత్సవాలకు సంబంధించి లడ్డు కొబ్బరి చిప్పల వేలంపాట నిర్వహించారు
ఈ లడ్డు వేలం పాట లక్ష్మీ నారాయణ అనే భక్తుడు వేలంపాట నందు పాల్గొని లక్ష రూపాయల కి లడ్డూ పాట పాడుకోవడం జరిగింది ఈ సందర్భంగా దేవాలయం ఛైర్మన్ గింజుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ లడ్డు విషయం లో అద్భుతంగా ఉండాలని పాట పాడుకున్న వారు భక్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా లడ్డు ప్రసాదాలు మంచిగా ఉండాలని లడ్డు 20/రూ. రూపాయలకు మించి అమ్మ రాదని 80 గ్రాములు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పాటదారులు ఛైర్మన్ గుడి ఈఓ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

# మల్యాలలో ఘనంగా 'బూత్ నిర్మాణ్ అభియాన్ణ కార్యశాల.. కొత్త సర్పంచులు, వార్డు సభ్యులకు సన్మానం.

మేకార్తి దినపత్రిక జనవరి 19

మల్యాల మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో 'బూత్ నిర్మాణ్ అభియాన్ణ మండల స్థాయి కార్యశాల సమావేశం ఆదివారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులను పార్టీ పక్షాన ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కరీంనగర్ జిల్లా బూత్ నిర్మాణ్ అభియాన్ కన్వీనర్ సాయిని మల్లేశం మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీకి బూత్ స్థాయి కమిటీలే వెన్నెముక అని పేర్కొన్నారు.

# రామకోటి ముగ్గులపోటీ విజేతలకు బహుమతుల ప్రధానం

– సంస్కృతి, సాంప్రదాయాలు అద్దంపట్టేలా ముగ్గులు ఉన్నాయి
– భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



మేకార్తి దినపత్రిక జనవరి 19

శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో తాలూకా స్థాయి పోస్టల్ ముగ్గుల పోటీలు నిర్వహించారు. గత 24 సంవత్సరాల నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం ముగ్గుల పోటీలో 536 మంది మహిళలు పాల్గొన్నారని సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు ప్రథమ బహుమతి సిఎచ్.రమ్య, ద్వితీయ బహుమతి కవిత, తృతీయ బహుమతి అర్చన లకు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ఆదివారం నాడు రామకోటి కార్యాలయంలో అందజేశారు. మరో 50 మందికి కన్సోలేషన్ బహుమతులు కూడా అందించారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఎంట్రీకి కూడా బహుమతి ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ముగ్గురు ఉన్నాయన్నారు ప్రతి మహిళ కూడా తనదైన శైలిలో ముగ్గులు వేసి కలర్స్ తీర్చిదిద్దడం మరియు సంక్రాంతి సంబంధించిన ముగ్గులు వేయడం తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా తీర్చిదిద్దారన్నారు.

# అరుణాచల గిరిపై ముస్తాబాద్ స్వాముల అడుగుజాడలు: శివనామ స్మరణతో పులకించిన క్షేత్రం!

– అరుణాచల క్షేత్రంలో ముస్తాబాద్ అయ్యప్ప స్వాముల భక్తి పారవశ్యం: ఒక ఆధ్యాత్మిక యాత్ర కథనం

మేకార్తి దినపత్రిక జనవరి ప్రతినిధి

తేదీ: జనవరి 19, 2026 వేదిక: అరుణాచలం (తిరువణ్ణామలై), తమిళనాడు విశేషం: మాఘ అమావాస్య పర్వదినం పీఠిక: స్మరణ మాత్రం చేతనే ముక్తినిచ్చే క్షేత్రం "కాశ్యాం తు మరణాన్ముక్తి: స్మరణాదరుణాచలే" అని పురాణాలు ఘోషిస్తున్నాయి. కాశీలో మరణిస్తే ముక్తి లభిస్తుందని, కానీ అరుణాచలంలో కేవలం ఆ స్వామిని స్మరించుకుంటేనే మోక్షం లభిస్తుందని దీని అర్థం. అటువంటి పరమ పవిత్రమైన క్షేత్రంలో, మాఘ మాసపు అమావాస్య వేళ ముస్తాబాద్?కు చెందిన అయ్యప్ప స్వాముల బృందం అడుగుపెట్టింది. నిత్యం అయ్యప్ప నామ స్మరణతో పునీతమయ్యే ఈ స్వాములు, శివ స్వరూపమైన అరుణగిరి చెంతకు చేరుకోవడం ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక సంగమంగా మారింది.మాఘ అమావాస్య: మౌన వ్రతం – మోక్ష ద్వారం ఈ ఏడాది జనవరి 18, 19 తేదీల్లో వచ్చిన మాఘ అమావాస్య (మౌని అమావాస్య) అత్యంత విశిష్టమైనది. మాఘ మాసంలో నదీ స్నానానికి, దాన ధర్మాలకు ఎంతటి ప్రాధాన్యత ఉందో, అరుణాచల గిరి ప్రదక్షిణకు అంతటి ఫలం ఉంటుందని భక్తుల నమ్మకం. ముస్తాబాద్ స్వాములు ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని, తెల్లవారుజామునే పవిత్ర స్నానాలు ఆచరించి, గిరి ప్రదక్షిణకు శ్రీకారం చుట్టారు.14 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణ: అడుగు అడుగునా ఒక అద్భుతం అరుణాచలంలోని గిరి ప్రదక్షిణ కేవలం ఒక నడక కాదు, అది ఒక తపస్సు. 14 కిలోమీటర్ల ఈ ప్రయాణంలో ఎనిమిది దిక్కులలో ఉన్న ఎనిమిది లింగాలు (అష్ట లింగాలు) భక్తులను ఆశీర్వదిస్తాయి:

- ఇంద్ర లింగం: ఐశ్వర్యం, కీర్తిని ప్రసాదిస్తుంది.
- అగ్ని లింగం: అనారోగ్యాలను తొలగించి శక్తినిస్తుంది.
- యమ లింగం: మృత్యు భయాన్ని పారద్రోలుతుంది.
- నైరుతి లింగం: శత్రు బాధల నుండి విముక్తి కలిగిస్తుంది.
- వరుణ లింగం: వ్యాధుల నుండి రక్షణ ఇస్తుంది.
- వాయు లింగం: శ్వాసకోశ మరియు మానసిక ప్రశాంతతనిస్తుంది.
- కుబేర లింగం: ఆర్థిక స్థిరత్వాన్ని చేకూరుస్తుంది.
- ఈశాన్య లింగం: సంపూర్ణ



జ్ఞానాన్ని మరియు మోక్షాన్ని ప్రసాదిస్తుంది.

ముస్తాబాద్ స్వాములు ఈ అష్ట లింగాలను దర్శించుకుంటూ, మండుతున్న ఎండను లెక్కచేయక, శివ నామ స్మరణతో 14 కిలోమీటర్ల దూరాన్ని సునాయసంగా పూర్తి చేశారు. "ఆ కొండ వైపు ఒక అడుగు వేస్తే యజ్ఞం చేసిన ఫలితం దక్కుతుందని శాస్త్రాలు చెబుతుంటే, మేము వేసిన ప్రతి అడుగు మా జన్మను ధన్యం చేసింది" అని స్వాములు తమ అనుభూతిని పంచుకున్నారు.బంగారు ఆలయంలో పరమేశ్వరుని దర్శనం గిరి ప్రదక్షిణ అనంతరం, భక్తులు ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించారు. అరుణాచలేశ్వరుడు ఇక్కడ 'తేజోలింగం' (అగ్ని లింగం) రూపంలో కొలువై ఉన్నాడు. ఆలయ శోభ, ఆ గోపురాల వైభవం భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఉన్నామలై అమ్మవారి దర్శనంతో స్వాములు తమ యాత్రలోని ప్రధాన ఘట్టాన్ని పూర్తి చేశారు. ఆలయ లోపల ఉండే ఆ ఆధ్యాత్మిక తరంగాలు తమలోని ఒత్తిడిని, అలసటను పటాపంచలు చేశాయని వారు ఆనందం వ్యక్తం చేశారు.ముస్తాబాద్ భక్తుల సందేశం యాత్ర ముగించుకుని తిరుపతికి బయలుదేరుతున్న సందర్భంగా స్వాములు మాట్లాడుతూ: "మా ముస్తాబాద్ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ అరుణాచలేశ్వరుడిని వేడుకున్నాము. ఇక్కడి గిరి ప్రదక్షిణ మాలో ఒక కొత్త ఉత్తేజాన్ని నింపింది. ఈ ఆధ్యాత్మిక యాత్ర మా జీవితంలో మరువలేని గుర్తు.ముగింపు: తదుపరి లక్ష్యం తిరుమల అరుణాచల శివ జాతరను కనులారా వీక్షించి, తరించిన స్వాముల బృందం ఇప్పుడు తిరుమల వేంకటేశ్వరుని దర్శనార్థం ప్రయాణమయ్యారు. హరిహర పుత్రుని దీక్షలో ఉండి, హరుడిని దర్శించుకుని, ఇప్పుడు హరి చెంతకు చేరుతున్న ఈ స్వాముల యాత్ర సంపూర్ణ ఆధ్యాత్మికతకు అద్దం పడుతోంది.
మేకార్తి దినపత్రిక, ప్రత్యేక ఆధ్యాత్మిక విభాగం.

# సిరిసిల్ల డిపో మేనేజర్ కు వినతి పత్రం. కొత్తపల్లి సర్పంచ్ నాగపురి బాలరాజుగౌడ్

మేకార్తి దినపత్రిక జనవరి 19 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి సర్పంచ్ మరియు పాలకవర్గం సభ్యులు సోమవారం సిరిసిల్ల డిపో మేనేజర్ ని కలిసి విద్యార్థుల కొరకు రోజు ఉదయము ఎనిమిది గంటలకు శ్రీ గాధ వెళ్లే బస్సు ను యధా విధంగా నడిపించాలని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో గాదం ఎల్లయ్య నాగేశ్వర్ శర్మ గ్రామస్తులు జిల్లా స్వామి ఉన్నమనేని రవీందర్ నాగపురి శ్రీనివాస్ గౌడ్ ఎలుక మల్లేశం శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారుం

# మున్సిపల్ ఎన్నికలకు ఇన్చార్జ్ల నియామకం.

పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించిన. సీ ఎం రేవంత్.

మేకార్తి దినపత్రిక జనవరి 19 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల నిర్వహణ, పార్టీ బలోపేతంపై దృష్టి సారిస్తూ పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా మంత్రులకు ఇన్చార్జ్ బాధ్యతలను అప్పగించారు.నియోజకవర్గాల వారీగా నియమించిన ఇన్చార్జ్లు ఇలా ఉన్నారు: ఆదిలాబాద్: సుదర్శన్ రెడ్డి నిజామాబాద్: ఉత్తమ్కుమార్ రెడ్డి మల్కాజ్గిరి: కోమటిరెడ్డి వెంకట్రెడ్డి చేవెళ్ల: శ్రీధర్బాబు మెదక్: వివేక్కరీంనగర్: తుమ్మల నాగేశ్వరరావు పెద్దపల్లి: జూపల్లి కృష్ణారావు నల్గొండ: అడ్లూరి లక్ష్మణ్ భువనగిరి: సీతక్క వరంగల్: పొంగులేటి మహబూబ్నగర్: పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహా జహీరాబాద్: అజహరుద్దీన్ నాగర్కర్నూల్: వాకిటి శ్రీహరి ఖమ్మం: కొండా సురేఖ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి అనుకూల ఫలితాలు సాధించేందుకు క్షేత్రస్థాయిలో సమన్వయం, పర్యవేక్షణ బాధ్యతలు ఈ ఇన్చార్జ్లకు అప్పగించినట్లు సమాచారం.

# జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల అవగాహన సదస్సు

మేకార్తీ దినపత్రిక నిజామాబాద్ ఇంచార్జ్ కె నాగేష్




ఈరోజు మోర్తాడ్ మండల్ తిమ్మాపూర్ గ్రామంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు అవగాహన సదస్సు నిర్వహించారు ముఖ్యఅతిథిగా మోర్తాడ్ సబ్ ఇన్స్పెక్టర్ రాము ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు బైకు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి అలాగే రాష్ట్ర డ్రైవింగ్ చేయరాదు సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని మరియు ట్రాఫిక్ సిగ్నల్ పాటించాలని యువతను ఉద్దేశించి మాట్లాడారు యువకులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదు అందరూ సురక్షిత డ్రైవింగ్ చేయగలరని ఆయన సూచించారు ఈ సదస్సులో తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ పుప్పాల నరేష్ గారు మరియు ఉపసర్పంచ్ సదానంద గౌడ్ మరియు గ్రామ కమిటీ సభ్యులు మరియు వార్డ్ మెంబర్లు సభ్యులు యువత అధిక సంఖ్యలో ప్రజలు హాజరైనారు

# నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా

మేకార్తి దినపత్రిక జనవరి 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నాగర్ కర్నూల్ జిల్లా పర్యటించారు. ఈ పర్యటనలో నాగర్ కర్నూల్ పట్టణంలోని ఎండబెట్ల దగ్గర ఉన్న కేసరి సముద్రం మీద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయలతో శంకుస్థాపన పనులను మంత్రి దామోదర్ రాజనర్సింహ స్థానిక శాసన సభ్యులు డా. రాజేష్ రెడ్డి , శాసన మండలి సభ్యులు దామోదర్ రెడ్డి తో కలిసి ప్రారంబించారు.నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిథిలోని వివిధ వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థల నిర్మాణ పనుల కోసం రూ. లు 20 కోట్లతో శంకుస్థాపన పనులను ప్రారంబించారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాగర్ కర్నూల్ ఎమ్మేల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి విజ్ఞప్తి మేరకు 9 కోట్ల రూపాయలతో పట్టణంలోని జూనియర్ కాలేజీ నూతన కళాశాల భవన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబన కొరకై నాగర్ కర్నూల్ పట్టణంలో 245 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఇందిరా మహిళా శక్తి పథకం 70,80,324 రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ పంపిణి చేశారు.

# మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 08 మందికి 80,500/- రూపాయల జరిమానా

- డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 04 గురికి ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున 20,000 రూపాయల జరిమానా
- మొత్తం జరిమానా డబ్బులు ? 1,00,500/-
- మద్యం సేవించి వాహనాలు నడపవద్దు
- డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు

మేకార్తి దినపత్రిక జనవరి 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 08 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 08 మందికి 80,500/- రూపాయల జరిమాన విధించారు.డ్రైవింగ్ లైసెన్లేని 04 గురికి 20,వేల జరిమానా విధించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడ్డ వారికి పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు.

# ఎస్ఐఎస్ఎఫ్-2026కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి..విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్

**- సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లను పరిశీలించిన విద్యాశా hbK డైరెక్టర్**

మేకార్తి దినపత్రిక

రాష్ట్రం, జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేసేలా సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ -2026 నిర్వహణకు అన్ని విధాల పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈనెల 19 నుంచి రామచంద్రపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్--2026 ఏర్పాట్లను శనివారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గాడియం స్కూల్ ప్రాంగణమంతా కలియతిరిగి సైన్స్ ఫెయిర్‌కు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా తనిఖీ చేశారు. ప్రధానంగా ఎంట్రెన్స్, ఎగ్జిట్ మార్గాలు, సూచిక బోర్డుల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్లు, భద్రతా చర్యలు, వసతి సౌకర్యాలు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు, ఉపాధ్యాయులు, అతిథులకు అవసరమైన వసతి, భోజనం, రవాణా ఏర్పాట్లపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సౌత్ ఇండియా నలుమూలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు, అతిథులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలన్నారు. ఎగ్జిబిట్లను ప్రదర్శించేందుకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు,



సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని స్పష్టం చేశారు. సైన్స్ ఫెయిర్‌ను తిలకించేందుకు వచ్చే సందర్శకులకు కూడా సులభంగా చేరుకునేలా, స్పష్టమైన సూచికలు, భద్రతా చర్యలు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసిన అన్ని కమిటీల సభ్యులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన వసతి, భోజనం, రవాణా, భద్రత, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యుత్, తాగునీరు తదితర విభాగాల కమిటీలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు చేపట్టాలన్నారు. ఆరు రాష్ట్రాల నుంచి పాల్గొననున్న విద్యార్థులు ఆనందంగా, ఉల్లాసంగా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, నోడల్ అధికారి మీడియా కమిటీ కన్వీనర్ వీణ జాకీర్ హుస్సేన్ మండల విద్యాశాఖ అధికారులు, నాగేశ్వర్ నాయక్, రాములు, విద్యాసాగర్, విజయకుమార్, వెంకట్ నర్సిములు, అనురాధ వివిధ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గుర్తింపు

**- ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మృతి**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది అని అచ్చంపేట ఎస్సై సద్దాం హుస్సేన్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే నిన్న రాత్రి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పడుకొని ఉన్న వ్యక్తిని ఈ రోజు ఉదయం సమయంలో స్థానికులు గమనించగా మృతి చెంది ఉన్నట్లు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. చనిపోయిన వ్యక్తి వివరాలు తెలిసిన వ్యక్తులు పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని వేటూ న్యూస్ లో పోస్ట్ చేయగా దానిని చూసిన స్థానికులు, ఆయన లింగోటం నివాసి శ్రీశైలంగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం ఎవరిదో తెలియక సందిగ్ధంలో ఉన్న తరుణంలో కథనంతో ఆచూకి కనుగొనేలా చేసినా వేటూ న్యూస్ పై సర్వత్రా ప్రశంసలు కురిపించారు

# మహిళ సాధికారత వ్యాపార నెట్వర్కింగ్ సమావేశంలో పాల్గొన్నా

**- మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డాఎఎ.చంద్రశేఖర్ .**

మేకార్తి దినపత్రిక

జహీరాబాద్ పట్టణంలోని పద్మశాలి భవనం లో జహీరాబాద్ నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి. అస్మా తబస్సుమ్ గారి ఆధ్వర్యంలో జరిగిన మహిళ వ్యాపార నెట్వర్కింగ్ సమావేశాలలో పాల్గొనడం జరిగింది.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజి మంత్రివర్యులు డాఎఎ. చంద్రశేఖర్ గారు మాట్లాడుతు సాధారణంగా పెద్ద పరిశ్రమలూ వ్యాపారాలకైతే పెట్టుబడి పెట్టే సంస్థలు చాలానే ఉంటాయి. కానీ చిన్నగా వ్యాపారం ప్రారంభించదలచుకున్న వాళ్లకి అప్పులూ బ్యాంకు లోన్లే ఆధారం. అందుకు పూచీకత్తు పెట్టడానికి స్థిరాస్తుల్ని చూపాల్సి ఉంటుంది. అవేవీ లేనివారు పెట్టుబడికి డబ్బులేక ఎంత మంచి ఆలోచన ఉన్నా వ్యాపారం ఆశలు వదులుకుంటారు.





అలాంటివారిని దృష్టిలో పెట్టుకుని వ్యాపారరంగంలో తమని తాము నిరూపించుకోవాలనుకునేవారికి ఆర్థికంగా అండగా ఉంటాం అన్నారు. ప్రతి మహిళలలోను వ్యాపార ఆలోచనలు ఉన్నపటికీ అది వ్యాపారంగా తెలియకపోవడం. మన గ్రామీణ ప్రాంతంలో అవసరాలను గుర్తించి ఆ అవసరాలనే ఆవిష్కరణలనుగా మార్చాలి మరియు స్థానిక పరిశ్రమలకు అణుగుణంగా మన వ్యాపారాలను ప్రారంభిస్తే గనుక మనకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుంది . త్వరలో అన్ని పరిశ్రమ యజమానులను సంప్రదించి మహిళలకు తగిన అవకాశాలు తమ కంపెనీలో వ్యాపార అవకాశాలను ఇవ్వాలని విన్నవిస్తాను. మరియు నిష్థ లో కూడా మహిళా ఆధారిత పరిశ్రమలు నెలకోల్వాలని పెద్దల దృష్టికి తసుకెత్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి గారు, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు కండెం. నర్సిములు గారు, మండల అద్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారు, మాక్సూద్ అహ్మద్ గారు, బ్లాక్ అద్యక్షులు అర్షద్ అలీ గారు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి గారు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ గారు, తదితరులు పాల్గొన్నారు...

# రోజు రోజుకు పెరుగుతున్న ఇసుక అక్రమ రవాణా

**- నిద్ర మత్తులో అధికారులు**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలంలోని దుందుభి వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. ఆదివారం సెలవు దినం కావడంతో ఇసుక రవాణా ఆగకపోవడం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ముఖ్యంగా నెంబర్ ప్లేట్స్ లేని ట్రాక్టర్లు రోడ్ల పై దూసుకొని వెళ్లే సమయంలో ప్రమాదం జరిగితే దానికి బాధ్యులు ఎవరు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిబంధనల ప్రకారం అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాల్సి ఉన్న వాటి అనవాళ్లే కనిపించడం లేదు ఇది అధికారుల నిర్లక్ష్యమా? లేక మాఫియా కి ఎవరి అండదండలు ఉన్నాయా? అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ట్రాక్టర్ ఇసుక 4000 నుండీ 7000 వరకు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చిన్న తప్పు చేస్తేనే శిక్షించే చట్టం ఇసుక మాఫియా విషయంలో ఎందుకు మౌనంగా ఉందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా నెంబర్ ప్లేట్స్ లేకుండా యధేచ్చగా ఇసుకను రవాణా చేసే వారి పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# జహీరాబాద్ నుండి మహిళల ఆవిష్కరణ ఎదగాలి...

మేకార్తి దినపత్రిక

ఈ కారిక్రామాన్ని ప్రారంభించి ఎన్నో అద్భుత సూచనలు ఇచ్చిన మాజి మంత్రివర్యులు డా. ఎ. చంద్రశేఖర్ గారు మాట్లాడుతు సాధారణంగా పెద్ద పరిశ్రమలూ వ్యాపారాలకైతే పెట్టుబడి పెట్టే సంస్థలు చాలానే ఉంటాయి. కానీ చిన్నగా వ్యాపారం ప్రారంభించదలచుకున్న వాళ్లకి అప్పులూ బ్యాంకు లోన్లే ఆధారం. అందుకు పూచీకత్తు పెట్టడానికి స్థిరాస్తుల్ని చూపాల్సి ఉంటుంది. అవేవీ లేనివారు పెట్టుబడికి డబ్బులేక ఎంత మంచి ఆలోచన ఉన్నా వ్యాపారం ఆశలు వదులుకుంటారు. అలాంటివారిని దృష్టిలో పెట్టుకుని వ్యాపారరంగంలో తమని తాము నిరూపించుకోవాలనుకునేవారికి ఆర్థికంగా అండగా ఉంటాం అన్నారు. యం. ఎస్. ఎఫ్ సామాజిక పారిశ్రామికవేత్త, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీమతి అస్మా గారు మాట్లాడుతూ.. జహిరాబాద్ ప్రాంతంలోని మహిళతో ఉన్న నైపుణ్యాలను గుర్తించి వ్యాపారం చేసే వాళ్ళల్లో ఉన్న వైపుశ్యాన్ని వ్యాపారాలుగా మారుస్తూ మహిళలు వ్యాపారం చేయుటకు కావలసిన ప్రతి మెళుకువలను ప్రదర్శించుటకు - మార్కెట్ కు సంబంధించిన సాధ్య అసాధ్యలు, ఏమిటి - ప్రణాలికలను ఎలా రచించాలి ఇలాంటి అనేక వ్యూహాలను ప్రదర్శించేందుకు బహుత్కార కారిక్రమం. ప్రతి మహిళలలోను వ్యాపార ఆలోచనలు ఉన్నపటికీ అది వ్యాపారంగా తెలియకపోవడం. మన గ్రామీణ ప్రాంతంలో అవసరాలను గుర్తించి ఆ అవసరాలనే ఆవిష్కరణలనుగా



మార్చాలి. స్థానిక పరిశ్రమలకు అణుగుణంగా మన వ్యాపారాలను ప్రారంభిస్తే గనుక మనకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుంది . త్వరలో అన్ని పరిశ్రమ యజమానులను సంప్రదించి మహిళలకు తగిన అవకాశాలు తమ కంపెనీలో వ్యాపార అవకాశాలను ఇవ్వాలని విన్నవిస్తాను. మరియు నిష్థ లో కూడా మహిళా ఆధారిత పరిశ్రమలు నెలకోల్వాలని పెద్దల దృష్టికి తసుకెత్తాం అన్నారు. సుమారు 300 మంది మహిళలు వివిధ గ్రామాలనుండి హాజరై వారి అభిప్రాయలను తెలియజేసారు ఈ కరిక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి గారు, మొగుడంపల్లి మండల అధ్యక్షులు మక్సూద్ అహ్మద్ గారు, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు కండెం నర్సిములు గారు, న్యాల్కల్ మండల అద్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారు, బ్లాక్ అద్యక్షులు అర్షద్ అలీ గారు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్ రెడ్డి గారు, శ్రీనివాస్ రెడ్డి గారు, మహిళా అధ్యక్షులు మమత చంద్రకళ, స్వరూప, మారుణీ బాయి, చన్ను బీ, మల్లికా రెడ్డి, అరుణ, ఈశ్వరమ్మ, ఆసియా, తుల్జమ్మ, తదితరులు పాల్గొన్నారు

# అచ్చంపేట లో మున్సిపాలిటీ ఎలక్షన్స్ లేవు

**- ఈ ఏడాది మే వరకు పాలకవర్గాల పదవీకాలం**

మేకార్తి దినపత్రిక




ఉమ్మడి పాలమూరు (మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్) జిల్లాలో మొత్తం ఇరవై ఒకటి (21) మున్సిపాలిటీలు ఉన్నాయి. అందులో అచ్చంపేట మరియు జడ్చర్ల మున్సిపాలిటీల పాలకవర్గాల పదవికాలం ఈ ఏడాది మే 6 తేదీ వరకు ఉండడంతో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపింది. కానీ మున్సిపాలిటీ రిజర్వేషన్లు మాత్రం ఖరారు చేసింది. అచ్చంపేట మున్సిపాలిటీ స్థానాన్ని బీసీ మహిళని మరియు జడ్చర్ల స్థానాన్ని జనరల్ కు కేటాయించారు. దీంతో ఈ రెండు మున్సిపాలిటీ లకు ఎన్నికలు లేవని నిర్ధారణ అయింది.

# చిట్కుల్ గ్రామంలో కాంగ్రెస్ “బాకీ కార్డును” విడుదల చేసిన పటాన్ చెరు మండల ఇంచార్జ మాజీ జడ్పిటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్

మేకార్తి దినపత్రిక

**కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను “బాకీ కార్డు ద్వారా ప్రజలకు వివరించండి**

పటాన్ చేరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను విడుదల చేసిన పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ మండల ఇంచార్జ్ గడీల శ్రీకాంత్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రశ్నించడానికి బీఆర్ఎస్ పార్టీ తీసుకున్న ఒక గొప్ప కార్యక్రమం బాకీ కార్డ్ అని ఆయన అన్నారు అన్ని రంగాల వారిని మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని హెగ్దేవా చేశారు మహిళలకు, వృద్ధులకు, యువతకు, రైతుల కు, సోదరీమణులకు కాంగ్రెస్ చెప్పిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యిందని ప్రతి ఒక్కరికి ఈ బాకీ కార్డ్ ద్వారా వివరించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుర్తుచేశారు ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ నాయకులు మరొక్కసారి మున్సిపల్ ఎన్నికల్లో అదే రీతిలో ప్రజలను మభ్యపెట్టే దిశగా చూస్తున్న తరుణంలో ఓటు కోసం వచ్చిన కాంగ్రేస్ నాయకులను నిలదీసి అడగాలని ఆయన సూచించారు మరొక్కసారి కాంగ్రేస్ మోసపూరిత వాగ్దానాలకు మన భవిష్యత్తును మన పిల్లల భవిష్యత్తును బలికానివ్వొద్దని....రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కి మద్దతుగా నిలిచి కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని అయిన కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు తలారి ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు గుండారపు సంపత్, సర్వోత్తం రెడ్డి, దప్పు



ప్రశాంత్, దేగల నరేష్, బ్యాగరి వెంకటేష్, భుజంగం, మాణిక్ రెడ్డి, సురేష్, రాజు, శ్రీధర్, దుర్గయ్య, దేగల కృష్ణ, సాయినాథ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కలప్ సాయికిరణ్, నవీన్ చారి, రాములు యాదవ్ మరియు ఎస్ ఆర్ కే యువసేన సభ్యులు పాల్గొన్నారు

# గ్రామ గ్రామనా పారిశుధ్య పనులు చేపట్టాలి

**- అధికారులకు ఆదేశాలు జారీ చేసినా ఎమ్మెల్యే**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులను వేగవంతంగా చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదివారం జూమ్ మీటింగ్ ద్వారా అన్ని మండలాల ఎంపిడివో మరియు పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయతీ పాలక వర్గాలతో కలిసి గ్రామాల్లో గత కొన్ని రోజులుగా ఏర్పడిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండి సర్పంచులు మరియు అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పారిశుధ్యం మరియు తాగునీరు, డ్రైనేజీ పనులపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి మరియు అన్ని మండలాల ఎంపిడివోలు పాల్గొన్నారు.

# రంగాపూర్ జాతరలో భారీగా ట్రాఫిక్ జామ్

**- ఆదివారం కావడంతో పోటెత్తిన భక్తులు**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం నల్లమల్ల ప్రాంతం రంగాపూర్ లో ప్రసిద్ధిగాంచిన హజ్రత్ నీరంజన్ షావలి జాతర కి నిన్న రాత్రి ప్రత్యేక ఏర్పాట్లతో గంధం వెళ్లిన సంగతి తెలిసిందే. గంధం వెళ్లిన మరుసటి రోజు ఆదివారం కావడంతో జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో పాటు రెండు రోజుల క్రితం శ్రీ ఉమామహేశ్వరం జాతర కూడా కావడంతో ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సంక్రాంతి పండుగ సెలవులు వరుసగా రావడం మరియు ఆదివారం రావడంతో భక్తులు దర్గా దగ్గర మొక్కులు చెల్లించుకోవడానికి అధిక సంఖ్యలో వస్తున్నారు. పోలీస్ సిబ్బంది ఎన్నో రకాల భద్రత కల్పించిన భక్తుల తాకిడి ఎక్కువగా ఉండడంతో ఉమామహేశ్వరం మరియు రంగాపూర్ దర్గా పరిసరాలు జనసంద్రంగా మారిపోయాయి.

## నందిగామ మండలం కూడలి గ్రామం సంగమేశ్వర స్వామి దేవస్థానం లో వేలం పాటలు

మేకార్తి దినపత్రిక



ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం దాములూరు గ్రామంలో సంగమేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి పండుగ సందర్భంగా జరగబోయే తిరుణాల ఉత్సవాలకు సంబంధించి లడ్డు కొబ్బరి చిప్పల వేలంపాట నిర్వహించారు
ఈ లడ్డు వేలం పాట లక్ష్మీ నారాయణ అనే భక్తుడు వేలంపాట నందు పాల్గొని లక్ష రూపాయల కి లడ్డూ పాట పాడుకోవడం జరిగింది ఈ సందర్భంగా దేవాలయం ఛైర్మన్ గింజుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ లడ్డు విషయం లో అద్భుతంగా ఉండాలని పాట పాడుకున్న వారు భక్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా లడ్డు ప్రసాదాలు మంచిగా ఉండాలని లడ్డు 20/రూ. రూపాయలకు మించి అమ్మ రాదని 80 గ్రాములు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పాటదారులు ఛైర్మన్ గుడి ఈఓ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దమ్మపేటలో అన్న ఎన్టీఆర్ 30వ వర్ధంతి,

మేకార్తి దినపత్రిక



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావుగారి 30వ వర్ధంతిని పురస్కరించుకొని,దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఉ? 8 30 గం.లకు బాలాజీ థియేటర్ సెంటర్,అన్న ఎన్టీఆర్,విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళు లు అర్పించి.మిఠాయిలు,పంచినారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎండి వలీపాషా, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప,మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్,నాయుడు వీరస్వామి,నాయుడు బాబురావు నాయుడు సుబ్బారావు,బంధం శ్రీవాసరావు,బోగి సత్యం,కణితి లక్ష్మణరావు, వార్డు సభ్యులు రూపా రాంబాబు,పసుమర్తి రామభద్ర,ఉయ్యాల లక్ష్మీనారాయణ,భుక్య రాజు, శోభల వెంకటేశ్వరరావు, షేక్ మౌలాలి,దయాకర్, సజ్జా రాంబాబు,చెర్ర ధర్మారావు, పానుగంటి మణికంఠ,డొక్కా ప్రకాశ్,పొదిలి కృష్ణ,రూపా నాగ రాజు నాయకులు,కార్యకర్తలు,నందమూరి
అభిమానులు,పాల్గొన్నారు పట్వారి గూడెంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి పట్వారిగూడెం సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన, మాజీ సొసైటీ చైర్మన్ కట్టం ఎర్రప్ప, మాజీ వైస్ ఎంపీపీ సున్నం బుల్లయ్య, తదితరులు

## ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- 11వ వార్డు బిజెపి అభ్యర్థి కడల మౌనిక రాములు**

మేకార్తి దినపత్రిక



మున్సిపల్ ఎన్నికలకు ఎన్నికల సంఘం రిజర్వేషన్లు ఖరారు చేసింది. దీంతో సంగారెడ్డి జిల్లా అధికారులు వార్డుల వారిగా వారి వారి రిజర్వేషన్లను ద్వారా కేటాయించారు. ఈ రిజర్వేషన్లు ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆశవాదులపై నీళ్లు చల్లినట్లు అయింది. ఏమి చేయాలో అర్థం కాలేదు పరిస్థితిలో అభ్యర్థులు ఉండిపోయారని చెప్పవచ్చు.ఈ నేపథ్యంలో భాగంగా ఆందోలు జోగిపేట మున్సిపల్ పరిధిలోని 11 వ వార్డు బీసీ మహిళ రిజర్వేషన్ రావడం జరిగింది. దీంతో కౌన్సిలర్ బరిలో బిజెపి పార్టీ నాయకులు కడల రాములు తన సతీమణి కడల మౌనిక ను బిజెపి పార్టీ తరఫున 11 వ వార్డు కౌన్సిలర్ గా బరిలో దింపేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది..! ఈ మున్సిపాలిటీకి రెండు విడతలు ఎన్నికలు జరిగాయి. ఆ రెండు విడతల్లో కూడా ఈ వార్డు నుంచి గెలుపొందిన వారు చేసిన సేవలు అంతంత మాత్రమే అని ప్రజలు ఖరాకండిగా చెబుతున్న వైనం..! మరి ఈసారి కమలం పార్టీ నుండి మహిళ అభ్యర్థి మౌనిక రాములు బరిలో దిగడం తో.. మరి ఓటర్ మహాశయులు ఎవరికి పట్టడం కడతారు అనేది వేచి చూడాల్సిందే.!

# నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల మెరిట్ జాబితా విడుదల

**- 1:1.5 నిష్పత్తిలో అభ్యర్థుల ఎంపిక**
**- ఈ నెల 22 నుంచి ఫిబ్రవరి 7వ తేదీ వరకూ సర్టిఫికెట్ల వెరిఫికేషన్**
**- అనంతరం సెలక్షన్ లిస్ట్ విడుదల చేయనున్న బోర్డు**
**- భర్తీకానున్న 2,322 పోస్టులు**

మేకార్తి దినపత్రిక



ప్రభుత్వ హాస్పిటళ్లలో ఖాళీల భర్తీ ప్రక్రియ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే 1257 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేసిన మెడికల్, హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు, 2322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సంబంధించిన మెరిట్ లిస్ట్‌ను శనివారం విడుదల చేసింది. రాత పరీక్షకు హాజరైన ప్రతి అభ్యర్థి సాధించిన మార్కులు, ఇతరత్రా వివరాలను బోర్డు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. మొత్తం 2322 పోస్టులకుగానూ 1:1.5 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసింది. ఈ లిస్టులో ఉన్న వారికి ఈ నెల 22 నుంచి ఫిబ్రవరి 7వ తేదీ వరకూ సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించి, అనంతరం సెలక్షన్ లిస్ట్ విడుదల చేయనున్నారు. వెంగళరావు నగర్‌లోనిఅబశ్రీశ్రీ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరగనుండగా, ఎవరెవరు ఎప్పుడు వెరిఫికేషన్‌కు రావాలనే వివరాలను వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవాలని అభ్యర్థులకు బోర్డు సూచించింది. 2024లో 6956 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసిన ప్రభుత్వం, ఇప్పుడు మరో 2322 పోస్టులను భర్తీ చేస్తోంది. దీంతో ప్రభుత్వ హాస్పిటళ్లలో నర్సింగ్ ఆఫీసర్ల కొరత పూర్తిగా తీరిపోనుంది.

### రికార్డు స్థాయిలో నియామకాలు

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వైద్యారోగ్య శాఖలో ఖాళీల భర్తీపై ప్రత్యేక దృష్టి సారించింది. మంత్రి దామోదర్ రాజనర్సింహ బాధ్యతలు చేపట్టిన తర్వాత రికార్డు స్థాయిలో 9,572 పోస్టుల భర్తీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం భర్తీ పూర్తయిన వాటితో సరిపెట్టుకోకుండా, 2026లో మరో 7,267 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ వేగవంతం చేసింది. ఇందులో నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫీమేల్) పోస్టులు, స్పెషలిస్ట్ డాక్టర్లు (టీవీవీపీ) పోస్టులు, ఫార్మసిస్టులు (గ్రేడ్-2) పోస్టులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, డెంటల్ అసిస్టెంట్ సర్జన్, తదితర పోస్టులు ఉన్నాయి.

### నాడు 18 వేలకుపైగా ఖాళీలు

ప్రభుత్వ హాస్పిటళ్లలో సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నది రేవంత్ సర్కార్ లక్ష్యం. ఇప్పటివరకు భర్తీ చేసినవి, ప్రస్తుతం ప్రక్రియలో ఉన్నవి కలుపుకుని ఈ ఏడాది జూన్ నాటికి సుమారు 16,839 పోస్టులు భర్తీ కానున్నాయి. 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్‌అబశ్రీశ్రీఎస్ సర్కార్, 2020లో కోవిడ్ వచ్చే వరకూ అసలు ప్రభుత్వ వైద్య వ్యవస్థను పట్టించుకోలేదు. కోవిడ్‌లో ప్రభుత్వ హాస్పిటళ్ల డొల్లతనాన్ని ప్రజలు సోషల్ మీడియా వేదికగా ఎండగట్టడం, ప్రతిపక్షాల నుంచి తీవ్రమైన విమర్శలు రావడంతో.. చివరి మూడు సంవత్సరాలు హాస్పిటళ్ల అప్‌గ్రేడేషన్‌కు భారీగా జీవోలు ఇచ్చారు. అక్కడక్కడ కొత్త భవనాల నిర్మాణ పనులను మొదలు పెట్టి, పూర్తి చేయలేకపోయారు. ఇక డాక్టర్లు, సిబ్బంది రిక్రూట్‌మెంట్ సంగతి అసలు పట్టించుకున్న పాపాన పోలేదు. వెరసి 2023 డిసెంబర్‌అబశ్రీశ్రీలో బీఆర్‌అబశ్రీశ్రీఎస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి, ప్రభుత్వ హాస్పిటళ్లలో ఖాళీ పోస్టుల సంఖ్య 18 వేలు దాటింది. అనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో, ఆరోగ్యశాఖ మంత్రిగా సీనియర్ నాయకుడు దామోదర్ రాజనర్సింహ బాధ్యతలు తీసుకున్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో ఖాళీలు అన్నీ భర్తీ చేస్తేనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలమని ఆయన భావించి, ఖాళీల భర్తీపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. జూన్ నాటికి 16 వేల పోస్టుల భర్తీ మంత్రి దామోదర్ పర్యవేక్షణ, వరస రివ్యూలు, కోర్టు కేసులపై ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ వాటిని క్లియర్ చేయించడంతో ఖాళీల భర్తీ ప్రక్రియ వేగంగా జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చేయనన్ని పోస్టులను ఈ రెండేళ్లలో ఆరోగ్యశాఖలో భర్తీ చేయడం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే నాటికి ప్రభుత్వ హాస్పిటళ్లలో ఖాళీగా ఉన్న 18 వేలకుపైగా పోస్టుల్లో, ఈ ఏడాది జూన్ నాటికి 16,839 పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తవుతోంది. అనంతరం మిగిలిన పోస్టులకు నోటిఫికేషన్లు ఇచ్చే అవకాశం ఉంది. క్షేత్రస్థాయిలో ఏఎన్‌ఎంల నుంచి మొదలుకొని స్పెషలిస్ట్ డాక్టర్ల వరకు అన్ని విభాగాల్లో ఖాళీలను భర్తీ చేస్తుండటంతో ప్రభుత్వ వైద్య సేవలు మరింత బలోపేతం కానున్నాయి.

### ఇప్పటికే భర్తీ పూర్తయిన పోస్టుల వివరాలు :

నర్సింగ్ ఆఫీసర్లు: 6,956 ల్యాబ్ టెక్నీషియన్లు (గ్రేడ్-2): 1,542 సివిల్ అసిస్టెంట్ సర్జన్లు (జూరా): 425 జూనియర్ అసిస్టెంట్లు (గ్రూప్-4): 334 ఆయుష్ మెడికల్ ఆఫీసర్లు: 138 ఫిజియోథెరపిస్టులు: 48 జూనియర్ అసిస్టెంట్లు (గ్రూప్-3): 39 అసిస్టెంట్ ప్రొఫెసర్లు (వీచీజీ): 28 ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు: 24 అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు (గ్రూప్-1): 20 డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు: 18 మొత్తం: 9,572 భర్తీ ప్రక్రియలో ఉన్న (×అ్రాతీశ్స్రతీవం) పోస్టులివే : నర్సింగ్ ఆఫీసర్లు: 2,322 మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫీమేల్): 1,931 స్పెషలిస్ట్ డాక్టర్లు (టీవీవీపీ): 1,623 ఫార్మసిస్టులు (గ్రేడ్-2): 732 అసిస్టెంట్ ప్రొఫెసర్లు: 607 డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు: 48 స్పీచ్ పాథాలజిస్టులు: 4 మొత్తం: 7,267

# ఆర్టీసీ కార్మికులు ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ ఉద్యమం: జున్ను రవి

మేకార్తి దినపత్రిక



భద్రాద్రి కొత్తగూడెం :భద్రాచలం, : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డిపో ఆర్టీసీ కార్మికులు ఈరోజు తెల్లవారుజామున పోస్ట్ కార్డ్ ఉద్యమం చేపట్టారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 2014 లో ఆర్టీసీలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీఇచ్చారు,14/09/2023 లో ాజు 7 శీట 2023 అసెంబ్లీలో తీర్మాణం చేసి,గవర్నర్ కి గత ప్రభుత్వం పంపించారు,గవర్నర్ ఆమోదంతెలిపి మరల ప్రభుత్వానికి ఆ ఫైల్ అందించారు.ఈలోగా ఎన్నికల కోడ్ రావటంవలన ఆప్రక్రియ అర్ధంతరంగా మధ్యలో ఆగిపోయింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలంగాణ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీఇచ్చారు.కానీ నేటికీ రెండు సం,,రాలు దాటి మూడవ సం,, రంలోకి వచ్చిన కూడా ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీ పై ఏలాంటి ప్రకటన గురించి ఊసేలేదు,ఇట్టి విషయంలో నేడు తెలంగాణ ఆర్టీసీ భద్రాచలం డిపో కార్మికుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కి పోస్ట్ కార్డ్ ఉద్యమం పేరుతో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ఆర్టీసీలో లో ఉద్యోగం చేస్తూ చనిపోయిన కుటుంబ సభ్యులకు ఇచ్చే చట్టపరమైన కారుణ్య నియామకాలు కాంట్రాక్ట్ పద్ధతిలో కాకుండా నేరుగా ఉద్యోగులుగా గుర్తించాలని లిఖిత పూర్వకంగా పోస్ట్ కార్డ్ జున్ను రవి ఆధ్వర్యంలో గవర్నర్ కి లేఖలు వ్రాశారు. ఇట్టి కార్యక్రమంలో యుగంధర్,భద్రం,కవిత,వి.వి.రావు,రాజేష్,ప్రకాష్
రావు,శేఖర్,నారాయణ,రాయల శ్రీను,రామకృష్ణ, విజయలక్ష్మీ,బాలకృష్ణ, అంజయ్య,సురేష్,షఫీ, పాషా,చారి,ఎస్వీలు, గళరావు,లింగం,ఉమ,సరిత,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పేరుకేమో ఫ్రీ బస్సు, దండిగా డబ్బులు వసూలు

**- అడిగినా రిపోర్టర్ల పైన అహంకారపు మాటలు**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం శ్రీ ఉమా మహేశ్వర దేవస్థానాన్ని దర్శించుకోవడానికి భోగ మహేశ్వరం చెక్ పోస్టుల వద్ద సిబియం ట్రస్ట్ తరపున ఫ్రీ బస్సు సౌకర్యం పెట్టిన సంగతి అందరికీ తెలిసిందే కానీ దేవస్థాన కమిటీ చైర్మన్ భీరం మాధవరెడ్డి తన ఇష్టానుసారంగా కొండ పైకి వెళ్ళిరావడానికి 50/- వసూలు చేస్తున్నారు అని సందర్శకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్రీ బస్సు కదా అని అడిగితే నా ఇష్టం వచ్చినట్లు చేస్తా నువ్వు ఎవరు నన్ను అడగడానికి అయినా డ్రైవర్ల జీతాలు, డీజిల్ ఊరికే వస్తుందా అందుకే డబ్బులు వసూలు చేస్తున్నా అని చైర్మన్ బదులు ఇస్తున్నారు. అక్కడే ఉన్న విలేకరులు చైర్మన్ ని అలాంటప్పుడు ఫ్రీ బస్సు అని ప్రచారం ఎందుకు చేస్తున్నారని అడగగా మీ విలేకరులంతా పనికిరాని వాళ్లు మీరు ఏంటి నాకూ చెప్పేది అని అహంకారం తో దుర్భాషలాడుతూ సమాధానం ఇచ్చాడు.మీ చేతనైనది చేసుకోండి ఎవరికి కంప్లైంట్ చేస్తారో చేసుకోండి అని విలేకరులను చులకన చేసి మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన చైర్మన్ ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి కి ముందు ఉండాలి కానీ దేవస్థానం పేరు అప్రతిష్ఠ పాలు చేయవద్దు ఇలాంటి వాళ్లు చైర్మన్ పదవికి అర్హులు కాదని కుల సంఘాల నాయకులు తెలిపారు. ఇలాంటి అహంకారపు చైర్మన్ పై స్థానిక ఎమ్మెల్యే గారు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నాళ్ళం సంపత్ కుమార్ గౌడ్ నియామకం

మేకార్తి దినపత్రిక



తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన నాళ్ళం సంపత్ కుమార్ గౌడ్ ను నియమించినట్లు తెలంగాణ గౌడ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం నియామక పత్రం నాళం సంపత్ కుమార్ గౌడ్ కు లక్ష్మణ్ గౌడ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా గౌడ సంఘం కొరకు సంపత్ కుమార్ గౌడ్ చేస్తున్న కృషిని చూసి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగిందన్నారు. సంఘ అభివృద్ధికి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సంపత్ కుమార్ గౌడ్ కృషి చేస్తారని ఆశిస్తూ రాష్ట్ర కార్యదర్శి గా నియమించడం జరిగిందని, ఈ నియామకం నేటి నుండి అమలులోకి వస్తుందన్నారు.తన నియామకం కొరకు సహకరించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టా పురం ఏకాంతం గౌడ్, జిల్లా అధ్యక్షులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ లకు సంపత్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంపత్ గౌడ్ మాట్లాడుతూ.. గౌడ సంఘం అభివృద్ధి కొరకు, గౌడ కులస్తులు రాజ్యాధికారం సాధించేందుకు కృషి చేస్తానని నాళ్ళం సంపత్ కుమార్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, జిల్లా అధ్యక్షులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, చెంగల ఏకాంబరం గౌడ్, టైగర్ రమేష్ గౌడ్, దొమ్మటి రాజు గౌడ్, కక్కెర్ల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యానం తరహాలో కోటిలింగాల అభివృద్ధి చేపట్టాలి

## - మాజీ ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ వర్మ

మేకార్తి దినపత్రిక

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లోని ప్రముఖ చారిత్రాత్మక పుణ్యక్షేత్రం కోటిలింగాలను యానం తరహాలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేపట్టాలని మాజీ ఏఎంసీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తిపాక వెంకటేష్ వర్మ ప్రభుత్వానికి సూచించారు. గోదావరి నదీ తీరాన ఉన్న ఈ ప్రాంతాన్ని గొప్ప పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల అవకాశాలు అనుకూలంగా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని ప్రణాళికతో నిధులు సమకూర్చి అభివృద్ధి పనులు చేపట్టిన ప్రస్తుత ప్రభుత్వంలో అవి ముందుకు సాగడం లేదని ఆయన ఆరోపిస్తున్నారు. తాజాగా పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్ లోని తూర్పు గోదావరి జిల్లాలో గోదావరి నది తీరా పర్యటక ప్రదేశమైన యానం ను మిత్ర బృందంతో ఆయన సందర్శించి



అభివృద్ధికి కారణమైన పరిస్థితుల గురించి అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.యానం తరహా అభివృద్ధి కోసం ప్రధానంగా గోదావరి తీరం వెంట ఉన్నట్లుగా కోటిలింగాల వద్ద కూడా అందమైన 'రివర్ ఫ్రంట్ల (నదీ తీర నడక దారి) గార్డెన్లు మరియు లైటింగ్ ఏర్పాటు చేపట్టి, బోటింగ్ సదుపాయాలకు పర్యాటకులను ఆకర్షించడానికి గోదావరి నదిలో స్పీడ్ బోట్ల, క్రూయిజ్ ప్రయాణాలు పునరుద్ధరించి, నది మధ్యన తీగలా వంతెన నిర్మాణం చేపట్టాలన్నారు. శాతవాహనుల మొదటి రాజధానిగా కోటిలింగాలకు ఉన్న చారిత్రక ప్రాధాన్యత, ప్రాముఖ్యతను చాటిచెప్పేలా మ్యూజియంను ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటకులు బస చేయడానికి హరిత హొటల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి, కాటేజీలు నిర్మించాలన్నారు. రవాణా సౌకర్యంకై కోటిలింగాల ముఖద్వారం నుండి రోడ్డును విస్తరించి డివైడర్ తో లైటింగ్ ఏర్పాటు చేసి, పలు ప్రాథమిక వసతులు, సౌకర్యాలు కల్పించాలని కోరారు. అభివృద్ధి చేసేందుకు అనుకూలంగా ఉన్న కోటిలింగాలను రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సందర్శించకపోవడం బాధాకరమని, పుష్కరాలు సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం, ఎమ్మెల్యే, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోటిలింగాల అభివృద్ధి కోసం దృష్టి సారించి నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో యానం రేంజ్‌లో అభివృద్ధి చెందేలా చొరవ చూపాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# హన్మకొండ జోలికి వస్తే ఉద్యమమే

**- బీఆర్ఎస్ హెచ్చరిక**

**- హన్మకొండ--వరంగల్ విలీనం సహించం: రాంమూర్తి పోలపల్లి**

మేకార్తి దినపత్రిక

హన్మకొండ జిల్లాను ముట్టుకుంటే అగ్నిగుండమేనని బీఆర్ఎస్ పార్టీ రాజకీయ విశ్లేషకులు రాంమూర్తి పోలపల్లి హెచ్చరించారు. హన్మకొండ--వరంగల్ జిల్లాల విలీన యత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్రపై అవగాహన లేకుండా ముఖ్యమంత్రి, ఆయనను అనుసరించే స్థానిక నాయకులు వ్యవహరిస్తున్నారని ఒక ప్రకటనలో విమర్శించారు. వరంగల్ ఏర్పడకముందే హన్మకొండ కాకతీయుల రాజధానిగా దక్షిణ భారతంలో విశాలంగా వెలుగొందిందని గుర్తు చేశారు. రాజధానిపై దాడులు పెరగడంతో 11వ శతాబ్దంలో గణపతి దేవుడు ఓరుగల్లుకు రాజధానిని మార్చిన ఘన చరిత్ర ఉందన్నారు. అలాంటి చరిత్రాత్మక నగర ఆస్తిత్వాన్ని కాపాడేందుకు కేసీఆర్ హన్మకొండను జిల్లాగా ఏర్పాటు చేసి కీర్తిని నిలిపారని తెలిపారు. ఇప్పుడు చరిత్ర తెలియని ముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యులు జిల్లాల విలీన ప్రయత్నాలు చేస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. హన్మకొండ, వరంగల్ రెండు నగరాల ప్రాముఖ్యతను కాపాడేందుకు ఎంతవరకైనా వెళ్తామని,



జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ నేతృత్వంలో భారీ ఉద్యమం చేపడతామని ప్రకటించారు. సరిహద్దులు ఖరారైన తర్వాత మళ్లీ విలీనాల పేరుతో ప్రాంతీయ ఆస్తిత్వాలను దెబ్బతీయడం కాంగ్రెస్‌కు అలవాటేనని విమర్శించారు. పరిపాలనా సౌలభ్యం కోసం కేసీఆర్ 33 జిల్లాలు ఏర్పాటు చేసి, సమీకృత కలెక్టరేట్లు, మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలను ప్రజలకు చేరువ చేశారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీ సుల్తాన్ తుగ్లక్‌ను మించిన నిర్ణయాలతో రాష్ట్ర ఆస్తిత్వాన్ని దెబ్బతీస్తోందని ఆరోపించారు. కాళోజీ నారాయణరావు మాటలను ఉదహరిస్తూ, ప్రాంతానికి ద్రోహం చేసిన వారిని ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెబుతారని రాంమూర్తి పోలపల్లి హెచ్చరించారు.

# పెగడపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా ఒరుగాల అరుణ- శ్రీనివాస్ ఏకగ్రీవం

మేకార్తి దినపత్రిక

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా పెగడపల్లి సర్పంచ్ ఒరుగాల అరుణ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అధ్యక్షతన మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లందరూ సమావేశమై సర్పంచుల ఫోరంఅధ్యక్షులుగా పెగడపల్లి సర్పంచ్ ఒరుగల అరుణ-శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది దేవిధంగాఉపాధ్యక్షులుగా ఐతరవేని లక్ష్మణ్ మోకేనపెల్లి గోపాల్ ప్రధాన కార్యదర్శిగా జీల రాకేష్ యాదవ్ సంయుక్త కార్యదర్శిగా ముంజ




మల్లేశ్వరి-మధుకర్ కోశాధికారిగా కాపరవేని చామంతి-నవీన్ అధికార ప్రతినిధిగా ఇస్లావత్ రమేష్ నాయక్ సలహాదారుగా సంధి రాజమణి-మల్లారెడ్డి కార్యవర్గ సభ్యులుగావెల్మ బలరాం రెడ్డి కాశవేని కుమార్ పులి రాజేశం మ్యాకల అంజమ్మ-మల్లయ్య బండారి మనెమ్మ-శ్రీనివాస్ అమిరిషెట్టి లక్ష్మీనారాయణ (పెద్ద మల్లారెడ్డి) ధనియాల రజిత-సురేష్ మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా నూతన సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఒరుగాల అరుణ శ్రీనివాసు ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నూతన మండల సర్పంచ్ల సంఘం ఫోరం అధ్యక్షుడు అరుణ శ్రీనివాస్ మాట్లాడుతూ నన్ను మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఎన్నుకున్న సర్పంచులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అదేవిధంగా మండలంలోని సర్పంచులకు ఏ సమస్యలు ఉన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ సహాయ సహకారాలతో తోటి నాయకులు నా మిత్రుడు మండల ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ సర్పంచులు అందరం కలిసి కూడా ఏ సమస్య ఉన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి మంత్రి సహాయ సహకారాలతో పరిష్కారమయ్యేలా పెగడపల్లి మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి మంత్రి లక్ష్మణ్ కుమార్ స్వామి సహకారాలతో మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దుతామని దీనికి మనందరం ఒకతాటిపై ఉంటూ మంత్రి సహకారంతో ముందుకు వెళ్దామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు వివిధ హొదాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో నన్ను ఎన్నుకుంటే అశ్వరావుపేటను అన్ని రంగాల్లోనూ అభివృద్ధిచేస్తా:

## అశ్వరావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి పఠాన్ కరిష్మా

మేకార్తి దినపత్రిక



ఎంతో చారిత్రక నేపథ్యం కలిగి కాకతీయులు ఏకచత్రాధిపత్యంగా రాణి రుద్రమ్మ దేవి ఏలిన పోరుగడ్డ అశ్వరావుపేట విభిన్న సంస్కృతులు విభిన్న మతాల సంస్కృతి సాంప్రదాయాలతో విరాజిల్లుతు ఆంధ్ర తెలంగాణ సంస్కృతులతో ఉన్న అశ్వరావుపేట గత పది సంవత్సరాల క్రితమే పురపాలక సంఘంగా ఏర్పడే అవకాశాలు ఉన్నప్పటికి కొంత మంది కుహనా రాజకీయ నాయకుల కుట్రలకు వారి స్వార్థ ప్రయో జనాలకు భలై ఇప్పుడే పురపాలక సంగంగా ఏర్పడి నందుకు సంతోషం అలాంటి ఎంతో ఘన చరిత్ర కలిగిన అశ్వారావుపేట పురపాలక సంఘానికి చైర్ పర్సన్ అభ్యర్థి గా బడుగు బలహీన వర్గాలు దళిత గిరిజన వర్గాలు ముస్లిం క్రైస్తవ మైనారిటీ వర్గాల మద్దతుతో ఆధార్ పార్టీ భల పరచిన చైర్ పర్సన్ అభ్యర్థిగా నన్ను ఎంపిక చేసినందుకు అందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజె స్తున్నాను నన్ను రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికుంటే అశ్వారావుపేట ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా సమస్యల పట్ల నాకు పూర్తి అవగాహన ఉంది పేదల పక్షాన నిలబడి ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర నాకుంది యీ కార్పొరేట్ పార్టీ లను గెలిపిస్తే వారు సంపాయించటానికే సరిపోతుంది నేను అలా కాదు సమస్య ఉంది అంటే మీ ఇంటి గుమ్మం ముందే నేనుంటా ఆ సమస్య పరిష్కరించే వరకు నిద్ర పోనీయను అధికారులను నిద్ర పోను ఇట్లు అశ్వారావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి పఠాన్ కరిష్మా 6302288104 9010070064

## 108 అంబులెన్స్ వారికి వేతనాలు లేక కుటుంబం కు భారం :

మేకార్తి దినపత్రిక

సమాచారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి ను పాదాభివందనాలతో నమస్కరించి వ్రాయునది తెలంగాణ 108 ఉద్యోగుల తెలంగాణ 108 అంబులెన్స్ ఉద్యోగుల జీతభత్యాల గురించి తెలియజేయునది




ఏమనగా మాకు గత డిసెంబర్ నెలలో సాలరీస్ ఇంతవరకు పడలేదు వేతనాలు రాలేదు అయినా సరే సంక్రాంతి పండుగ జరుపుకోవడం జరిగింది వేతనాలు లేకుండ కుటుంబ భారం పోషించలేక తీవ్రంగా ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నాము కొట్టుమిట్టాడుతున్నాము కనుక దయచేసి మా డిసెంబర్ నెల వేతనాలు ఇప్పించగలరని పాదాభివందనలతో మీకు కోరుకుంటున్నాము కావున మాపై దయ చూపి తెలంగాణ రాష్ట్ర 108 అంబులెన్స్ ఉద్యోగులకు డిసెంబర్ నెల వేతనాలు ఇప్పించగలరని మా యొక్క మనవిలి ఇట్లు తెలంగాణ రాష్ట్ర 108 అంబులెన్స్ ఉద్యోగుల సంఘం

## మన ముఖ్యమంత్రి ను కూడా ఆడపిల్లల చదువంటేనే ఎక్కువ మక్కువ"

**- ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో ఇంటరాక్షన్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ**

మేకార్తి దినపత్రిక




అమ్మాయిల చదువుకే పెద్దపీట..శ్రీవిద్య అనే విద్యార్థిని మాట్లాడుతూ.. తాను యూపీఎస్సీ ఎగ్జామ్‌లో మంచి ర్యాంక్ సాధించి ఐఏఎస్ అవుతానని ఆత్మవిశ్వాసంతో చెప్పింది. మంత్రి స్పందిస్తూ "చదువులో, నాయకత్వ లక్షణాల్లో అమ్మాయిలే ముందుంటున్నారు. మన ముఖ్యమంత్రి గారికి కూడా ఆడపిల్లల చదువంటేనే ఎక్కువ మక్కువ" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి బాలికల విద్య కోసం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. విద్యార్థిని ఇంగ్లీషులో మాట్లాడిన తీరు, ఆమె కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

**-వేదికపైనే రియల్ ఇన్‌స్పిరేషన్**

ఐఏఎస్ కావాలన్న విద్యార్థుల లక్ష్యాలకు మంత్రి అక్కడికక్కడే స్ఫూర్తిని నింపారు. వేదికపై ఉన్న విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, మహిళా ఐపీఎస్ అధికారినిని విద్యార్థులకు చూపిస్తూ.. "మీరు కోరుకున్న లక్ష్యానికి ప్రతీకలు ఇక్కడే ఉన్నారు. యోగితా రాణా కశ్మీర్ నుంచి వచ్చి ఇక్కడ సేవలందిస్తున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకోండి" అని వారిని విద్యార్థులకు పరిచయం చేశారు. ముగ్గురు అధికారిణులతో మాట్లాడించి, విద్యార్థిణులు ఇన్‌స్పైర్ అయ్యేలా చేశారు.

## సిద్దిపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి ఉమ్మడి మెదక్

మేకార్తి దినపత్రిక



రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక, హుస్నాబాద్, గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మరియు చెర్యాల మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఉదయం ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐడీఓసీ), సిద్దిపేటలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లిజ్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి అధ్యక్షతన జిల్లాలోని ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి మున్సిపాలిటీలో 50 శాతం స్థానాలను మహిళలకు రిజర్వేషన్ కల్పించినట్లు తెలిపారు. మహిళా రిజర్వేషన్‌లను డ్రా పద్ధతిలో ఆయా పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖోకు హన్మకొండ కుర్రాడి ఎంపిక

**నారాయణపేటలో జరగనున్న సబ్ జూనియర్స్ పోటీలకు రాజారపు కార్తికేయ యాదవ్ ఎంపిక**

మేకార్తి దినపత్రిక




నారాయణపేట వేదికగా ఈ నెల 18 నుంచి 20 వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ ఖోఖో పోటీలకు హన్మకొండ జిల్లా సోమిడి గ్రామానికి చెందిన రాజారపు కార్తికేయ యాదవ్ ఎంపికయ్యాడు. ఖోఖో కోచ్ అయిన తండ్రి రాజారపు రమేష్ పర్యవేక్షణలో కఠిన శిక్షణ పొందిన కార్తికేయ రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను నిరూపించాడు. హైదరాబాద్ బాలాపూర్‌లోని ఎడిఫై స్కూల్లో 9వ తరగతి చదువుతున్న కార్తికేయ ఎంపిక కావడం పట్ల క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్, ఎడిఫై పాఠశాల ప్రిన్సిపల్ శైలజ కార్తికేయను అభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు

# అతిరథి వేడుకలు మొదలయ్యేది అప్పుడే!



మలయాళ కథానాయకులు టొవినో థామస్, బసిల్ జోసెఫ్, వినీత్ శ్రీనివాసన్ కలిసి 'అతిరథి' సినిమాతో తెరపై సందడి చేయడానికి సన్నద్ధమవుతున్నారు. అరుణ్ అనిరుధన్ దర్శకత్వం వహించారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. దీన్ని ఓనం పండగ సందర్భంగా తీసుకురాబోతున్నట్లు ఇప్పటికే ప్రకటించింది చిత్రబృందం. తాజాగా ఈ చిత్రాన్ని అనుకున్న తేదీ కన్నా ముందుగానే థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్టర్‌ను పంచుకుంది. "వేడుకలు ఇప్పుడు మొదలవుతున్నాయి.. మే 14న బాణసంచా పేలబోతుంది" అనే వ్యాఖ్యను జోడించింది. డా.అనంతు ఎస్, బసిల్ జోసెఫ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దర్శన రాజేంద్రన్, జరీన్ షిహాబ్ తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. కాలేజీ బ్యాక్‌డ్రాప్ నేపథ్యంలో దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# బాలీవుడ్‌పై రెహమాన్ కామెంట్స్.. స్పందించిన ప్రముఖులు



బాలీవుడ్ గురించి ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ వ్యక్తం చేసిన అభిప్రాయంపై దుమారం రేగుతోంది. దీనిపై ప్రముఖులు స్పందిస్తున్నారు. 'అవి డేంజరస్ కామెంట్స్' అని రచయిత్రి శోభా డే మండిపడగా.. రెహమాన్ ఇలాంటి స్టేట్‌మెంట్ ఇవ్వడాన్ని తాను నమ్మలేకపోతున్నానని, ఆయన వ్యాఖ్యలను కొందరు అపార్థం చేసుకొని ఉండొచ్చని ప్రముఖ స్క్రీన్ రైటర్ జావేద్ అక్తర్ అన్నారు.

"రెహమాన్‌కు బాలీవుడ్‌లో వర్క్ లేకపోవడానికి కారణం మతం కాదు. ముంబయిలో నాకు తెలిసిన చాలామందికి రెహమాన్‌పై గౌరవం ఉంది. అంతర్జాతీయ ప్రాజెక్టులతో ఆయన బిజీగా ఉంటున్నారని, విదేశాల్లో ఆయన నిర్వహించే ప్రోగ్రామ్స్ ఎక్కువ సమయం తీసుకుంటున్నాయని, అందుకే తమ ప్రాజెక్టులకు ఆయన అందుబాటులో ఉండరేమో అని ఇక్కడ మేకర్స్ అనుకోవచ్చు. పైగా తొలి నుంచి రెహమాన్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్. అందుకే చిన్న నిర్మాతలు ఆయన్ను సంప్రదించలేకపోవచ్చు. కమ్యూనిటీ కారణంగానే ఆయనకు అవకాశాలు తగ్గుతున్నాయనే దాన్ని నేను నమ్మను" అని జావేద్ పేర్కొన్నారు. ఇదే అంశంపై సింగర్ షాన్ మాట్లాడుతూ.. "ఇక్కడ మతపరమైన కోణం ఉందని నేను అనుకోవడం లేదు. ఒకవేళ అదే కారణమైతే.. కొందరు హీరోలు ఇప్పుడు స్టార్ హీరోలుగా ఉండేవారు కాదు కదా" అని అభిప్రాయపడ్డారు.


**రెహమాన్ ఏమన్నారు?**

రెహమాన్ ఇటీవల ఓ మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో 'బాలీవుడ్‌లో తమిళ్ లేదా మహారాష్ట్రేతరులపై పక్షపాతం ఉంటుందా?' అని ప్రశ్నించగా.. వ్యక్తిగతంగా తానెప్పుడూ ఎలాంటి వివక్షను ఎదుర్కొలేదని తెలిపారు. "ఎనిమిదేళ్లుగా ఇండస్ట్రీలో 'పవర్ షిఫ్ట్' నెలకొంది. సృజనాత్మకత లేని వారే కీలకంగా వ్యవహరిస్తున్నారు. దీనికి మతపరమైన అంశం ఓ కారణమై ఉండొచ్చు. అది నాకు నేరుగా ఎదురుకాలేదు గానీ.. గుసగుసలు వినిపించాయి. నేను పని కోసం వెతకను. చిత్తశుద్ధి ఉంటే పనే మన వద్దకు వస్తుందని విశ్వసిస్తా" అని రెహమాన్ అన్నారు.



# బాలీవుడ్‌లో మరొకటి?

'పరాశక్తి' సినిమాతో ఈ ఏడాదికి స్వాగతం పలికింది అందాల తార శ్రీలీల. ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా అలరిస్తున్న ఈ భామ.. హీరో కార్తిక్ ఆర్యన్‌తో ఓ హిందీ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడామె మరో బాలీవుడ్ సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ధర్మ ప్రొడక్షన్స్ నిర్మాణంలో రూపొందుతున్న చిత్రం 'నాగ్జిల్లా'. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ చిత్రంలో కథానాయికగా శ్రీలీలను ఎంపిక చేసిందట చిత్రబృందం. ఫాంటసీ నేపథ్యంలో తీర్చిదిద్దుతున్న ఈ చిత్రంలో కూడా కార్తిక్ ఆర్యనే హీరో కావడం విశేషం. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే.. శ్రీలీల, కార్తిక్ కాంబినేషన్‌లో ఇది రెండో సినిమా అవుతుందని నిర్మాణ సంస్థ సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి తన డ్యాన్స్‌లతో తెరపై మ్యాజిక్ చేసే శ్రీలీల.. కార్తిక్‌తో కలిసి నాగలోకంలో ఎలాంటి హంగామా చేస్తుందో చూడాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.



# తిరుమలకు సినీ నిర్మాత బండ్ల గణేశ్ పాదయాత్ర

సినీ నిర్మాత బండ్ల గణేశ్ తిరుమలకు పాదయాత్ర చేపట్టనున్నారు. వైకాపా హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబు అరెస్టైన సమయంలో మొక్కుకున్న మొక్కును తీర్చుకుంటానని ఆయన తెలిపారు. ఈనెల 19న ఉదయం 9 గంటలకు షాద్‌నగర్‌లోని తన నివాసం నుంచి 'సంకల్ప యాత్ర' ప్రారంభిస్తానని బండ్ల గణేశ్ వెల్లడించారు.

"మన నాయకుడు, దేశం గర్వించే దార్శనికుడు చంద్రబాబుపై వేసిన అభాండాలు తొలగిపోవాలని.. జైలు నుంచి ఆయన బయటకు రావాలని సుప్రీంకోర్టు గడపపై నిలుచుని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించా. 'నా గడప నుంచి నీ కొండ దాకా పాదయాత్ర' చేస్తానని మొక్కుకున్నా. ప్రతి తెలుగువాడి ప్రార్థనలతో చంద్రబాబు మళ్లీ అఖండ విజయంతో పూర్వ వైభవాన్ని సాధించుకున్నారు. ఇటీవలే కేసులన్నీ కొట్టేశారు. దీంతో నా మనసు కుదుటపడింది. నా కుటుంబం మొక్కు గుర్తు తెచ్చుకుంది. అందుకే అమ్మానాన్నల ఆశీర్వాదాలతో షాద్‌నగర్‌లోని మా ఇంటి గడప ముందు కొబ్బరికాయ కొట్టి పాదయాత్ర ప్రారంభిస్తాను. ఆ శ్రీనివాసుని అనుగ్రహంతో కొండకు చేరి దర్శనం చేసుకుంటాను. ఇది రాజకీయ యాత్ర కాదు. నా మనోవేదన తీర్చిన, నా కోరిక నెరవేర్చిన, నా మాట ఆలకించిన ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామికి నా మొక్కుబడి చెల్లింపు" అని బండ్ల గణేశ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# సంక్రాంతి సినిమాలు..

## వీరికి 'డబుల్ ధమాకా'.. గమనించారా?





ఎప్పటిలాగే ఈ సంక్రాంతికీ పెద్ద హీరోల సినిమాలతోపాటు చిన్న చిత్రాలు విడుదలై, ప్రేక్షకులకు వినోదాన్ని పంచాయి విజయవంతంగా ప్రదర్శితమవుతున్నాయి. కొందరు నటులు, ఓ సంగీత దర్శకుడు వీటిలో రెండ్రెండు సినిమాలకు వర్క్ చేయడం విశేషం. వారెవరంటే..?

జరీనా వహాబ్: 'ది రాజాసాబ్'లో హీరో ప్రభాస్‌కు నానమ్మగా నటించిన ఆమె .. 'మన శంకరవరప్రసాద్ గారు'లో కథానాయకుడు చిరంజీవికి తల్లిగా కనిపించారు.

బుల్లిరాజు: 'సంక్రాంతి వస్తున్నాం'లో నటించిన బాల నటుడు రేవంత్.. బుల్లిరాజు గా గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే. 'మన శంకరవరప్రసాద్ గారు', నవీన్ పొలిశెట్టి హీరోగా తెరకెక్కిన 'అనగనగా ఒక రాజు' లోనూ అతడు నవ్వులు పూయించాడు.

ఈ ముగ్గురు ఇలా: 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' శర్వానంద్ హీరోగా తెరకెక్కిన 'నారీ నారీ నడుమ మురారి'లో సునీల్, సత్య, వెన్నెల కిశోర్‌లు సందడి చేశారు. సత్య 'ది రాజాసాబ్'లోనూ కనిపించారు.

భీమ్స్: 'మన శంకరవరప్రసాద్ గారు', రవితేజ హీరోగా రూపొందిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రాలకు మ్యూజిక్ అందించి ప్రేక్షకుల్ని అలరించారు.

# ఆ గౌరవాన్ని అంత తేలికగా తీసుకోలేను!



వైవిధ్యమైన కథలతో ప్రేక్షకుల్ని అలరిస్తుంటారు బాలీవుడ్ హీరో విక్రాంత్ మాస్సే. 'ట్వెల్త్ ఫెయిల్' చిత్రానికి గానూ జాతీయ స్థాయిలో నిలిచిన ఈయన.. ఆ గౌరవాన్ని అంత తేలికగా తీసుకోలేనని అంటున్నారు. ఇటీవలే ఓ కార్యక్రమంలో పాల్గొన్న విక్రాంత్ ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డును గెల్చుకున్న క్షణాల్ని గుర్తుచేసుకున్నారు. "ఇది నేను చాలా కాలంగా ఎదురుచూస్తున్న కల. 2004లో నేను కెరీర్‌ను ప్రారంభించా. అప్పుడు నటన గురించి నాకేమీ తెలియదు. రోజులు గడుస్తున్నకొద్దీ ఈ కళను నేర్చుకోవడం ప్రారంభించాను. నా జీవితమంతా కెమెరా ముందు గడపాలని తెలుసుకున్నా. ఎందుకంటే కథలు చెప్పడం, ప్రజలకు ప్రాతినిధ్యం వహించడం నాకు నిజంగా నచ్చిన విషయం. జాతీయ అవార్డు కేవలం ఒక వేడుక లాంటి క్షణం కాదు.. బాధ్యతను గుర్తుచేస్తుంది. గుర్తింపుతో వచ్చే బరువు ఇది. ప్రతి నటుడు తన సినిమాను ప్రశంసించాలని కలలు కంటాడు. ఆ కల నిజమైనప్పుడు చాలా ఆనందంగా ఉంటుంది. అలాగే మీరు మరింత కష్టపడి మెరుగ్గా పని చేయాల్సిన బాధ్యత కూడా ఉంటుంది" అని అన్నారు విక్రాంత్ మాస్సే.

# ధనుష్ కొత్త సినిమా..


## రూ.84 కోట్ల నష్టపరిహారం కోరిన ఇరోస్



ధనుష్ కృతి సనన్ జంటగా నటించిన లేటెస్ట్ మూవీ 'తేరే ఇష్క్ మే' తెలుగులో అమరకావ్యం). గతేడాది నవంబరులో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ నెల 23 నుంచి 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ కానుంది. ఈ క్రమంలోనే ఈ చిత్రానికి చిక్కులు ఎదురయ్యాయి. గతంలో తాము నిర్మించిన హిట్ మూవీ 'రాంఝనా' కు సీక్వెల్ అని 'తేరే ఇష్క్ మే'ను ప్రచారం చేశారని, దానికి తమ అనుమతి తీసుకోలేదని ఇరోస్ ఇంటర్నేషనల్ సంస్థ ఆరోపించింది. ఈ మేరకు బాంబే హైకోర్టును ఆశ్రయించింది. నిర్మాణ సంస్థ 'కలర్ ఎల్లో', దర్శకుడు ఆనంద్ ఎల్. రాయ్ కాపీరైట్ చట్టాన్ని ఉల్లంఘించారని, తమ ప్రతిష్ఠను దెబ్బ తీశారని, అందుకుగానూ రూ.84 కోట్లు నష్టపరిహారంగా ఇప్పించాలంటూ పిటిషన్ దాఖలు చేసింది. 'రాంఝనా'లోని కొన్ని పాత్రలు 'తేరే ఇష్క్ మే'లో కొనసాగాయని పేర్కొంది.

'రాంఝనా' కూడా ధనుష్- ఆనంద్ ఎల్. రాయ్ కాంబినేషన్‌లో రూపొందిందే. 2013లో విడుదలై హిట్ అందుకున్న ఈ మూవీ గతేడాది రీ-రిలీజ్ అయింది. విషాదాంతం ఉన్న ముగింపును భిన్నంగా మార్పు చేసి సినిమా ఆత్మనే దెబ్బతీశారంటూ రీ-రిలీజ్ అనంతరం ఇరోస్‌పై ధనుష్, ఆనంద్ ఎల్. రాయ్ అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తాము ధనుష్ టీమ్ నేరుగా సంప్రదించామని, విడుదలకు ముందు వారు అభ్యంతరం తెలపలేదంటూ అప్పుడు ఇరోస్ చెప్పడం గమనార్హం.

# 'తుడరుమ్' దర్శకుడితో మరోసారి?



గతేడాది 'తుడరుమ్' సినిమాతో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు మలయాళ అగ్రహీరో మోహన్‌లాల్. దర్శకుడు తరుణ్ మూర్తి తెరకెక్కించిన ఈ చిత్రంలో ఆయన ట్యాక్సీ డ్రైవర్‌గా కనిపించి సినీప్రియుల్ని ఆకట్టుకున్నారు. తాజాగా మోహన్‌లాల్ తన రాబోయే ప్రాజెక్టు కోసం మరోసారి తరుణ్ మూర్తితో చేతులు కలిపినట్లు తెలుస్తోంది. 'ఎల్365' (వర్కింగ్ టైటిల్) పేరుతో దీన్ని రూపొందించనున్నట్లు సమాచారం. ఈ నెల 23న చిత్రీకరణ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారని, ఇప్పుడు రాబోయే చిత్రాన్ని మునుపటి కన్నా భారీగా తీర్చిదిద్దాలని నిర్ణయించుకున్నట్లు మోహన్‌లాల్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆయన 'దృశ్యం 3', 'పేట్రియాట్' లాంటి సినిమా చిత్రీకరణలతో బిజీగా ఉన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com